నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | ఆదివారం | 10-11-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 279 | పేజీలు: 4 | వెల: రూ.1/-

వైద్యుల నిర్లక్ష్యంతో యువతి మృతి

హైదరాబాద్: కుత్బుల్లాపూర్‌లోని మల్లారెడ్డి ఆస్పత్రి వద్ద శనివారం సాయంత్రం తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. చికిత్స కోసం వచ్చిన యువతి వైద్యుల నిర్లక్ష్యంతో ప్రాణాలు కోల్పోయిందని ఆమె బంధువులు ఆస్పత్రి ఎదుట ఆందోళనకు దిగారు. అయితే, కవవరేజీకి వెళ్లిన మీడియా ప్రతినిధులపై మల్లా రెడ్డి ఆస్పత్రి బౌన్సర్లు దాడి చేశారు.

హైదరాబాదీలకు అలర్ట్...

హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో నవంబర్ 11న తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని సంబంధిత అధికారులు తెలిపారు. మరమ్మతుల దృష్ట్యా సోమవారం ఉదయం 6 గంటల నుంచి మరుసటి రోజు ఉదయం 6 గంటల వరకు నీటి సరఫరా ఉండబోదని అధికారులు చెప్పారు. హైదరాబాద్ నగరంలోని అక్రమ నిర్మాణాపై మరోసారి హైడ్రా విరుచుకుపడింది.

తిరుమల శ్రీవారి ఆలయంలో వైభవంగా పుష్పయాగం

- ప్రఖ్యాత పుణ్యక్షేత్రం తిరుమలలో భక్తుల రద్దీ నెలకొంది
- స్వామివారిని దర్శించుకున్న 64,983 మంది భక్తులు
- హుండీ ద్వారా 3.49 కోట్ల రూపాయల ఆదాయం

తిరుమల,నవంబర్9,(నిజం చెపుతాం) ప్రఖ్యాత పుణ్యక్షేత్రం తిరుమలలో భక్తుల రద్దీ నెలకొంది. శుక్రవారం నాడు 64,983 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 25,324 మంది తలనీలాలు సమర్పించారు.తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 3.49 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది.వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 26 కంపార్టుమెంట్లు నిండిపోయాయి. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి 18 నుంచి 20 గంటల సమయం పట్టింది. శ్రీవారి దర్శనం కోసం కంపార్ట్‌మెంట్లలో వేచివున్న భక్తులకు సేవకులు అల్పాహారం, మంచినీరు, పాలు అందజేశారు.పవిత్ర కార్తీకమాసంలో శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని తిరుమల శ్రీవారి ఆలయంలో పుష్పయాగ మహోత్సవం వైభవంగా జరిగింది. సువాసనలు వెదజల్లే 17 రకాల పుష్పాలు, ఆరు రకాల పత్రాలతో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారికి వేడుకగా పుష్పార్చన నిర్వహించారు టీటీడీ అర్చకులు. వేదమంత్రోచ్చారణలతో తిరుమలగిరులు పులకించాయి. మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు పుష్పయాగ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. మలయప్ప స్వామి, శ్రీదేవి, భూదేవి ఉత్సవ మూర్తులకు పట్టు వస్త్రాభరణాలతో అలంకరించి వేదమంత్రోచ్చారణల మధ్య అర్చకులు పుష్ప కైంకర్యం చేశారు.చామంతి, సంపంగి, నూరు వరహాలు, రోజా, గన్నేరు, మల్లె, మొల్లలు, కనకాంబరం,

రాహుల్ వాగ్దానం మేరకు అన్ని వర్గాలకు సామాజిక న్యాయం

కులగణనతో సరికొత్త విప్లవయాత్రకు శ్రీకారం చుట్టామన్న సీఎం రేవంత్ రెడ్డి

- కులగణనపై రాహుల్ గాంధీ ట్వీట్... స్పందించిన రేవంత్ రెడ్డి
- తెలంగాణలో కులగణన ప్రారంభమైందన్న రాహుల్ గాంధీ
- కులాల సర్వే గణన ప్రారంభంతో సరికొత్త విప్లవయాత్రకు శ్రీకారం

హైదరాబాద్,నవంబర్9,(నిజం చెపుతాం) తెలంగాణ కులగణన సర్వే చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో కులగణన ప్రారంభమైందని... రాష్ట్రంలోని అన్ని వర్గాల అభివృద్ధికి సంబంధించిన విధానాలను రూపొందించడానికి ఈ డేటాను వినియోగిస్తామని ఎక్స్ వేదికగా రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు. మహారాష్ట్రలోనూ ఇదే జరగనుందని... పార్లమెంట్‌లో ఈ కులగణను ఆమోదించి, రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం అడ్డుగోడలను బద్దలు కొడతామని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ట్వీట్‌ను రీట్వీట్ చేస్తూ... రేవంత్ రెడ్డి స్పందించారు.తెలంగాణలో ఈరోజు కులాల సర్వే గణన ప్రారంభంతో సరికొత్త విప్లవయాత్రకు శ్రీకారం చుట్టామని రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ వాగ్దానం మేరకు రాష్ట్రంలోని అన్ని వర్గాలకు సామాజిక న్యాయం సాకారం కానుందని పేర్కొన్నారు. కులగణన చేపట్టిన కార్యక్రమం చేపట్టిన ఈ రోజు చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడుతుందన్నారు

14 నుంచి కాంగ్రెస్ ప్రజా విజయోత్సవాలు: భట్టి విక్రమార్క

- నవంబర్ 14 నుంచి డిసెంబర్ 9 వరకు ప్రజా విజయోత్సవాలు
- డిసెంబర్ 9న హైదరాబాద్ నగరంలో భారీగా ప్రజా విజయోత్సవాలు
- ఈ 25 రోజులపాటు వివిధ రకాల కార్యక్రమాలతో పాటు పలు కీలక అభివృద్ధి పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది

హైదరాబాద్,నవంబర్9,(నిజం చెపుతాం) తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనపై నవంబర్ 14 నుంచి డిసెంబర్ 9 వరకు ప్రజా విజయోత్సవాలు నిర్వహించనున్నట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.ప్రజా విజయోత్సవాలు ఏ విధంగా జరపాలి, ఏ అంశాలపై ప్రచారం చేయాలనే దాని విధివిధానాలు రూపొందించేందుకు భట్టి విక్రమార్క అధ్యక్షతన శనివారం కేబినెట్ సబ్ కమిటీ సమావేశమైంది.ఈ సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకోవడంతోపాటు రోడ్ మ్యాప్ సిద్ధం చేశారు. ప్రజా ఉత్సవాల్లో భాగంగా ఉస్మానియా ఆస్పత్రి, స్పోర్ట్స్ వర్సిటీకి శంకుస్థాపన చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. నవంబర్ 28న పారామెడికల్, 16 నర్సింగ్ కాలేజీలను ప్రారంభిమస్తామన్నారు. ఉత్సవాల్లో భాగంగా పలు కంపెనీలతో ఒప్పందాలు చేసుకుంటామని చెప్పారు. గ్రూప్-4కు ఎంపికైన వారికి నియామకపత్రాలు అందజేస్తామన్నారు.డిసెంబర్ 9న హైదరాబాద్ నగరంలో భారీగా ప్రజా విజయోత్సవాలు నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వివరించారు. దివంగత మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి రోజున ప్రజా విజయోత్సవాలు ప్రారంభించి, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ పుట్టిన రోజు వరకు నిర్వహించే విధంగా ప్రణాళికలు రూపొందించింది. విజయోత్సవాల్లో భాగంగా భారీగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఈ 25 రోజులపాటు వివిధ రకాల కార్యక్రమాలతో పాటు పలు కీలక అభివృద్ధి పనులకు ప్రభుత్వం

శ్రీకారం చుట్టనుంది. రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్‌లో చేపట్టబోయే కార్యక్రమాలపైనా ప్రజలకు ఈ సందర్భంగా వివరించనున్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నుంచి మొదలుపెట్టి రాష్ట్ర వ్యాప్తంగా గ్రామస్థాయి వరకు ఈ సంబరాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

తెలంగాణ ప్రజలకు తెలిసొచ్చింది

కేసీఆర్

- కాంగ్రెస్ సర్కారుపై కేసీఆర్ సంచలనం
- చ్చే ఎన్నికల్లో 100 శాతం విజయం మనదే అని ధీమా వ్యక్తం
- ఆర్ఎస్ నేతలు హైరానా పడాల్సిన అవసరం లేదు

సిద్దిపేట,నవంబర్9,(నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందన్నారు ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్. వచ్చే ఎన్నికల్లో 100 శాతం విజయం మనదే అని ధీమా వ్యక్తం చేశారు.శనివారం పాలకుర్తి నియోజకవర్గ నేతలతో సిద్దిపేట జిల్లా ఎర్రవెల్లిలోని తన నివాసంలో కేటీఆర్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చి 11 నెలల పూర్తయిందని.. ఇప్పుడు ఏం కోల్పోయారో తెలంగాణ ప్రజలకు తెలుసొచ్చిందని కేసీఆర్ వ్యాఖ్యానించారు. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ప్రజలు చెబుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్ నేతలు హైరానా పడాల్సిన అవసరం లేదన్నారు. సమాజాన్ని నిలబెట్టి, నిర్మాణం చేయాల్సిన ప్రభుత్వం.. కూలగొడతామని పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడుతుందని మండిపడ్డారు.అధికారం ఇచ్చింది కూల్చడానికి కాదు.. నిర్మించడానికి అని కేసీఆర్ అన్నారు. ప్రభుత్వం అంటే అందర్నీ కాపాడాలని అన్నారు. ప్రజలు బాధ్యత ఇస్తే.. అంతే బరువుతో సేవ చేయాలన్నారు కేసీఆర్. గతంలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకంటే 90 శాతం ఎక్కువే చేశామని కేసీఆర్ చెప్పారు. ఈ సమావేశం సందర్భంగా కేసీఆర్ సమక్షంలో సినీ నిర్మాత శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు.మాకు మాటలు రావనుకుంటున్నారా..? ఇవాళ మొదలు పెడితే రేపటి వరకు మాట్లాడతాం అని కేసీఆర్ అన్నారు. రౌడీ పంచాయతీలు చేయడం తమకు కూడా తెలుసని చెప్పారు. ప్రజలను కాపాడాల్సింది పోయి.. భయపెడతారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు మీకు బాధ్యత అప్పగించారు.. బాధ్యతాయుతంగా సేవ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. అరెస్టులకు భయపడేది లేదని స్పష్టం చేశారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల తర్వాత కేసీఆర్ ప్రజల్లోకి రాలేదు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత కేసీఆర్‌కు తొంటి ఆపరేషన్ జరిగిన విషయం తెలిసిందే. వైద్యుల సూచన మేరకు ఆయన విశ్రాంతి తీసుకుంటున్నారు. ప్రజలను నేరుగా కలవడంతోపాటు పార్టీ శ్రేణుల్లో కేసీఆర్ ఉత్సాహం నింపనున్నారు.

మన దేశంలో సమానత్వం ఉంది..

కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్

బెంగళూరునవంబర్9,(నిజం చెపుతాం) : మహిళా సాధికారత, పితృస్వామ్యంపై కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు చేశారు. పితృస్వామ్యం మహిళ ఎదుగుదలను అడ్డుకుంటే ఇందిరా గాంధీ ఏ విధంగా ప్రధానమంత్రి అయ్యారని ప్రశ్నించారు.బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలో సమానత్వం ఉందని.. స్త్రీ, పురుష వివక్ష లేదన్నారు.మహిళా సాధికారతపై అడిగిన ప్రశ్నపై కేంద్రమంత్రి స్పందిస్తూ.. "భారత్‌లో మహిళల ఎదుగుదలను పితృస్వామ్యం అడ్డుకుంటే.. మరి ఇందిరాగాంధీ ప్రధాని ఎలా అయ్యారు..? ఇలాంటివి విని మోసపోకండి. మీ కోసం మీరు నిలబడి, తర్కయుక్తంగా మాట్లాడితే. ఏ పితృస్వామ్యం మిమ్మల్ని, మీ ఎదుగుదలను అడ్డుకోలేదు" అని సీతారామన్ పేర్కొన్నారు. అయితే.. మహిళలకు తగిన సౌకర్యాలు కల్పించడం లేదని, దీని కోసం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు.

2025 ఏడాదికి సెలవులు ఖరారు చేసిన తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్,నవంబర్9,(నిజం చెపుతాం): 2025 ఏడాదికి గాను సాధారణ, ఐచ్ఛిక సెలవుల జాబితాను తెలంగాణ ప్రభుత్వం ఖరారు చేసింది. 2025లో మొత్తంగా 27 సాధారణ సెలవులు, 23 ఐచ్ఛిక సెలవులు ఉన్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు.



రేవంత్ రెడ్డి, కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో మండిపడిన బండి సంజయ్

- మహారాష్ట్రలో రేవంత్ రెడ్డి అబద్ధాలు చెబుతున్నారని ఆగ్రహం
- తాము మహారాష్ట్రకు వెళ్లి కాంగ్రెస్ బండారం బయటపెడతామని హెచ్చరిక
- ప్రజలు ఇబ్బందులు పడుతుంటే కేసీఆర్ బయటకు రాలేదని విమర్శ

నకిరేకల్ లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ మానవత్వం - బాధితుడికి ఆర్థిక సాయం

మిర్యాలగూడ నవంబర్ 9 (నిజం న్యూస్)

నకిరేకల్ కి చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ మానవత్వం చాటుకుంటూ పంతంగి సోమయ్యకి ఆర్థిక సాయం అందించారు. వివరాల్లోకి వెళితే, మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి గ్రామానికి చెందిన సోమయ్య రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్ర గాయం తగిలి, సికింద్రాబాద్ లోని ప్రైవేటు హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. అయితే, చికిత్స ఖర్చులకై ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్న ఈ కుటుంబానికి ఈ రోజు హాస్పిటల్ కు వెళ్లిన ఫౌండేషన్ ప్రతినిధి కర్నాటి నరేష్, సోమయ్య భార్య జ్యోతికి రూ.20,200 సాయం అందజేశారు.ఈ సందర్భంగా కర్నాటి నరేష్ మాట్లాడుతూ, "మేము కొందరం ఒక వాట్సాప్ గ్రూపుగా ఏర్పడి ప్రతి నెల రూ.200 జమ చేస్తూ వచ్చిన నిధులను కష్టాల్లో ఉన్న కుటుంబాలకు సాయం అందించేందుకు ఉపయోగిస్తున్నాం," అని తెలిపారు.

మంగాపురం గ్రామంలో వృద్ధురాలి అనుమానస్పద మృతి - 24 గంటల్లో కేసు చేదిస్తామని మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు

వేములపల్లి నవంబర్ 9 (నిజం న్యూస్)

వేములపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మంగాపురం గ్రామంలో నవంబర్ 8న 75 ఏళ్ల వృద్ధురాలు లక్ష్మమ్మ అనుమానస్పద స్థితిలో మరణించింది. ఈమె ఆలకుంట దుర్గయ్య పెద్ద కుమారుడు మరియు కోడలు వద్ద నివాసం ఉంటున్నారు. రోజువారీగా ఉదయం 9 గంటలకు పనికి వెళ్లిన కుమార దంపతులు సాయంత్రం 5 గంటలకు తిరిగి ఇంటికి వచ్చినప్పుడు, లక్ష్మమ్మను ఇంటి వరండాలో అనుమానాస్పదంగా పడి ఉండగా, చెవికి ఉండవలసిన దిద్దులు, నల్లపూసల గొలుసు లేకుండా కనిపించారు. దీనిపై వారు గ్రామ పెద్దల సహకారంతో వెంటనే వేములపల్లి పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించారు.విషయం తెలుసుకున్న ఎస్సీ గారి ఆదేశాల మేరకు వేములపల్లి ఎస్సై వెంకటేష్, మిర్యాలగూడ రూరల్ సీఐ వీరబాబు మరియు మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు సంఘటన స్థలాన్ని సందర్శించారు. ప్రాథమిక దర్యాప్తులో వృద్ధురాలి శరీరంపై గాయాలు ఏవీ లేకపోవడం గమనించబడింది. ఇంటి చుట్టూ మూడు వైపులా పొరుగువారి ఇళ్లు ఉండగా, ఇది మెయిన్ రోడ్డు కి సమీపంగా ఉంది. సంఘటన స్థలంపై నిర్దిష్ట విచారణ జరుపుతున్నామని పోలీసులు తెలిపారు.ఈ సంఘటన స్థలంలో గేటు వద్ద ఒక చెవిదిద్దు లభించడం విచారణలో కీలక ఆధారంగా కనుగొనబడింది. డి.ఎస్.పి రాజశేఖర్ రాజు మీడియాతో మాట్లాడుతూ, "వృద్ధురాలి మృతి పట్ల అన్ని కోణాల్లో విచారణ చేపట్టాము. 24 గంటల్లో ఈ కేసును పూర్తి వివరాలతో చేదిస్తామని ఆశిస్తున్నాము," అని అన్నారు.

ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల గురించి స్పందించని బిసి నాయకుడు బీజేపీ ఎంపీ లక్ష్మణ్ కులగణన గురించి స్పందించడం హాస్యాస్పదంగా ఉంది.....లింగంగౌడ్

మిర్యాలగూడ నవంబర్ 9 (నిజం న్యూస్)

ఒక జాతీయ పార్టీకి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షునిగా ఉన్న ఎంపీ లక్ష్మణ్ ఆరు శాతం ఉన్నటువంటి అగ్రవర్ణ పేదలకు పదిశాతం రిజర్వేషన్లు ఇచ్చి బీసీల నోటి కాడి ముద్ద లాక్కుంటే నోరు మెదపని ఆయన ఈ రోజు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కులగణన చేసి బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతామంటే కులగణను వ్యతిరేకిస్తూ మాట్లాడడం విడ్డూరంగా హాస్యాస్పదంగా ఉందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి అద్వానీ నుంచి నేటి ప్రధాని మోడీ వరకు అందరూ బీసీ వ్యతిరేకులేనని దుయ్యబడ్డారు.బిజెపి పార్టీ నే కులగణన వ్యతిరేక పార్టీ అని అన్నారు.లక్ష్మణ్ ఒక బీసీ బిడ్డగా కులగణన జరుగుతుంటే మద్దతు తెలపకున్నా పరవాలేదు మీ పార్టీ స్టాండ్ అదే కాబట్టి,కానీ దానికి వ్యతిరేకంగా అదొక కుట్ర అని మాట్లాడడం బీసీలను అవమానించడమే అవుతుందన్నారు. వెంటనే ఆ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని జాజుల విజ్ఞప్తి చేశారు

బీసీలకు రక్షణ చట్టం (అట్రాసిటీ) తీసుకురావాలనీ బీసీ కమీషన్ చైర్మన్ నిరంజన్ గారికి విజ్ఞప్తి చేసిన బీసీ నేత లింగంగౌడ్

మిర్యాలగూడ నవంబర్ 9 (నిజం న్యూస్)

ఈమధ్య కాలంలో తరచుగా బీసీలపై దాడులు జరిగి కులం పేరుతో కుల వృత్తులను,కులాలను తిడుతూ వేధింపులకు గురిచేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాదిరిగా తెలంగాణ రాష్ట్రంలో కూడా బీసీలకు రక్షణ చట్టం తీసుకురావాలని బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్ గారిని కలిసి విజ్ఞప్తి చేసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని బీసీ కులాలను కించపరుస్తూ మాట్లాడుతున్నారని గ్రామాభివృద్ధి కమిటీల పేరుతో కొన్ని కులాలను గ్రామ బహిష్కరణ చేసిన సందర్భాలు ఉన్నాయన్నారు. కొన్ని గ్రామాలలో రజకులు తప్పకుండా బట్టలు దక్కాల్సిందేనని గ్రామ అభివృద్ధి కమిటీ తీర్మానం చేసి అలా బట్టలు ఉతకని రజకులను గ్రామ బహిష్కరణ చేసిన సందర్భాలు కూడా ఉన్నాయన్నారు ప్రభుత్వం వీటిని అన్నింటిని దృష్టిలో పెట్టుకొని బీసీల కోసం ప్రత్యేక చట్టం రూపొందించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఎంబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బడే సబ్ పాల్గొన్నారు.

రైతుల మోసాల చరిత్ర బరాసదే, ఆదుకుంటున్నది కాంగ్రెస్ - కాంగ్రెస్ నేత ధనవత్ సిద్దు నాయక్

మిర్యాలగూడ నవంబర్ 9 (నిజం న్యూస్)

తెరాస ప్రభుత్వ చరిత్ర రైతులను మోసం చేయడమేనని, రైతులను ఆదుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ పార్టీ నాయకుడు ధనవత్ సిద్దు నాయక్ అన్నారు. మీడియాతో మాట్లాడుతూ పలు అంశాలను ప్రస్తావించారు."రైతులకు రుణమాఫీ చేసి గౌరవం ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే. 500 రూపాయల బోనస్‌తో రైతులను ఆదుకున్నది కూడా కాంగ్రెస్ పాలనే," అని అన్నారు. "ఇప్పటివరకు తెరాస నాయకులు పాలాభిషేకం చేయాల్సింది సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే బీఎల్ ఆర్‌కే. మా ఎమ్మెల్యే బీఎల్ ఆర్ బైక్ మీద మిల్లులకు వెళ్లి రైతులకు ధాన్యం రేట్లు కట్టించి సహాయం చేశారు," అని వివరించారు.భాస్కర్ రావు మిల్లులకు వెళ్లి రైతులకు ధాన్యం రేట్లు నిర్ణయించడంలో ఎప్పుడూ సహకరించలేదని, బీఎల్ ఆర్ చరిత్ర రైతులకు సహాయపడటం అని అన్నారు. "తెరాస పాలనలో రైతుల ధాన్యం మిల్లుల దగ్గర పండగ చేయించుకున్న చరిత్ర ఉంది, కానీ బీఎల్ ఆర్ రైతులకు భోజనం పెట్టి వారిని ఆదుకున్న చరిత్ర కలిగిన వ్యక్తి," అని ధనవత్ సిద్దు నాయక్ గుర్తు చేశారు."రైతుల దగ్గర తెరాస నాయకుల మాయ మాటలు నమ్మించే పరిస్థితి ఇప్పుడు లేదు. రైతుల పక్షాన నిలబడుతున్నది కాంగ్రెస్ పార్టీ మాత్రమే," అని ధనవత్ సిద్దు నాయక్ అభిప్రాయపడ్డారు.

సబ్ కమిటీలు చురుకుగా పని చేయాలి

–మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి

మునుగోడు నవంబర్ 09 నిజం న్యూస్): తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం గొడుగు కింద కొనసాగే జర్నలిస్టుల ఆరోగ్య, ఇళ్ల స్థలాల, మహిళా సంక్షేమ, దాడుల వ్యతిరేక, సోషల్ అండ్ డిజిటల్ మీడియా, గ్రామీణ విలేకరుల సంక్షేమ, భావ స్వేచ్ఛ మేగజైన్ సబ్ కమిటీలు అంకితభావంతో చురుకుగా పనిచేయాలని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ , ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయు) జాతీయ అధ్యక్షులు, టీయూడబ్ల్యూజే సలహాదారు కె.శ్రీనివాస్ రెడ్డి సూచించారు. శుక్రవారం నాడు బషీర్ బాగ్ లోని టీయూడబ్ల్యూజే కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ అధ్యక్షతన జరిగిన సబ్ కమిటీ బాధ్యుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆయా కమిటీలు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ, యూనియన్ పట్ల జర్నలిస్టుల్లో విశ్వాసాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని శ్రీనివాస్ రెడ్డి సూచించారు. గత ఐదేళ్లుగా ఆరోగ్య కమిటీ సంతృప్తికరమైన సేవలందిస్తుందని ఆయన కితాబు ఇచ్చారు. జర్నలిస్టులకు ఆరోగ్య పథకం రూపకల్పనకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని, ఆ పథకం ప్రవేశపెట్టేంత వరకు నిమ్స్ ఆసుపత్రిలో జర్నలిస్టులు ఆరోగ్య సేవలు పొందాలని ఆయన తెలిపారు. అలాగే ఏ సొసైటీల్లో లేకుండా, ఇళ్ల స్థలాలకు నోచుకోని జర్నలిస్టుల సమగ్ర సమాచారాన్ని సేకరించేందుకు హౌసింగ్ కమిటీ కృషి చేయాలన్నారు. మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు జర్నలిస్టులకు ఇంటి స్థలాలను అందించే విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు దాడుల వ్యతిక కమిటీ అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. వృత్తిలో మహిళలు అనుభవిస్తున్న ప్రత్యేక సమస్యలను వెలికి తీసేందుకు మహిళా కమిటీ కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రాంనారాయణ, ఐజేయు కార్యదర్శి వై.నరేందర్ రెడ్డి, ఆరోగ్య కమిటీ సలహాదారు డాక్టర్ ధనుంజేయ, కన్వీనర్ ఏ.రాజేష్, హౌసింగ్ కమిటీ కన్వీనర్ వి.వి.రమణ, మహిళా కమిటీ కన్వీనర్ పి.స్వరూప, గ్రామీణ విలేకరుల కమిటీ కన్వీనర్ గుడిపల్లి శ్రీనివాస్ తో పాటు, సభ్యులు కంది,శ్రీనివాస్ రెడ్డి రజినీకాంత్,శ్రీనివాస్ లతో పాటు ఆయా కమిటీల సభ్యులు పాల్గొన్నారు...

అన్ని దానముల కన్నా అన్నదానము మిన్న: బుసిరెడ్డి ఫౌండేషన్ ద్వారా ఆత్మబంధు

మిర్యాలగూడ నవంబర్ 9 (నిజం న్యూస్)

నల్గొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గంలో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి స్వర్గస్తులైన వారి కుటుంబాలకు అండగా నిలిచి ఆత్మబంధు కార్యక్రమం ద్వారా శుక్రవారం ఒక్కో కుటుంబానికి 100 భోజనాలు పంపించారు.

ఈ కార్యక్రమం భాగంగా స్వర్గస్తులైన:

1. రాత్లా రాములు నాయక్, పెద్దవూర మండలం, బెత్తెల తండా
2. పోలేపల్లి చిన్న సైదయ్య, తిరుమలగిరి సాగర్ మండలం, రాజవరం గ్రామం
3. రాగి రావులమ్మ, త్రిపురారం మండలం, బెజ్జికల్ గ్రామం
4. ధనావత్ మాలిక్ నాయక్, త్రిపురారం మండలం, మాటూర్ గ్రామం

వారి కుటుంబాలకు ఈ సహాయం అందించింది. బుసిరెడ్డి పాండురంగారెడ్డి మాట్లాడుతూ, "అన్నదానం కోటిగోవుల దాన ఫలితంతో సమానమై, దానాలన్నిట్లో అన్నదానం మిన్న" అని అన్నారు.ఈ కార్యక్రమంలో బుసిరెడ్డి ఫౌండేషన్ సభ్యులు, ఇతరులు పాల్గొని సేవలు అందించారు. సహాయం కోసం 9581742356 నంబర్‌కు సంప్రదించవలసిందిగా బుసిరెడ్డి పాండురంగారెడ్డి పిలుపునిచ్చారు.

హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై పోలీసుల దాడి ఆగ్రహంతో మండిన నల్గొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

మిర్యాలగూడ, నవంబర్ 9(నిజం న్యూస్)

హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై పోలీసులు అమానుషంగా దాడి చేసిన ఘటనను నల్గొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దళిత బంధు లబ్ధిదారులకు రెండో విడత ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించడమే నేరమా అంటూ కోటిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రజా ప్రతినిధులను ప్రభుత్వం ప్రశ్నిస్తే, పోలీసుల చేత నేరుగా దాడులు చేయించడమేనా?"ఇది ఇందిరమ్మ రాజ్యమా? ప్రజల కోసం పోరాడే ప్రతినిధులను ఇంత విచక్షణారహితంగా పోలీసులు లక్ష్యంగా చేయడం గర్హనీయం. కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యే అని చూడకుండా అమానుషంగా దాడి చేయడం న్యాయవిరుద్ధం," అని కోటిరెడ్డి వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి ప్రోద్భలంతో ఈ దాడి – బీఆర్ఎస్ సైనికులు వెనుకడుగు వేయరంటూ హెచ్చరికకౌశిక్ రెడ్డిపై దాడి వెనుక రేవంత్ రెడ్డి హస్తం ఉందని ఆరోపిస్తూ, కోటిరెడ్డి తన తీవ్ర నిరసన తెలిపారు. "బీఆర్ఎస్ సైనికులు ఈ తాటాకు చప్పుళ్లకు భయపడే వారికాదు. ప్రజల హక్కుల కోసం ఎప్పటికీ నిలబడతారు," అని కోటిరెడ్డి తెలిపారు. పోలీసులపై చర్యలు తీసుకుని, అరెస్టైన కార్యకర్తలను విడుదల చేయాలి"కౌశిక్ రెడ్డిపై దాడికి పాల్పడిన పోలీసులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, అరెస్టైన బీఆర్ఎస్ కార్యకర్తలందరినీ వెంటనే విడుదల చేయాలని కోటి రెడ్డి డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకు ప్రకటించిన 6 గ్యారంటీల అమలు కోసం పోరాడుదాం..

– ఉస్తెల సృజన మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు డిమాండ్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో నవంబరు 09(నిజం చెపుతాం)

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికల ముందు మేనిఫెస్టోలో ప్రకటించిన 6 గ్యారంటీల అమలు కోసం రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు పోరాటాలు నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా సమాఖ్య జిల్లా సమితి ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని ఆమె డిమాండ్ చేశారు.ఈ సమావేశం మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షులు సోమన సబిత అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సృజన ప్రసంగిస్తూ...నూతన ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు కావస్తున్న ఇచ్చిన వాగ్దానాలు అమలు కావడం లేదని మహిళలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించడం కొంత ఉపయోగం జరిగినప్పటికీ మహిళల సమాన హక్కులు అమలు కాలేదని అన్నారు,దేశంలో మహిళలపై అత్యాచారాలు పెరిగినాయని నేరస్తులపై ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసి కేసులు త్వరితగతిన పరిష్కరించాలని వారిని కఠిన శిక్షలు అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.గ్రామ స్థాయి నుండి సమాఖ్యను నిర్మాణం చేస్తామని అన్నారు, గ్రామ మండల జిల్లా రాష్ట్ర నిర్మాణ మహాసభల సన్నాహాలు చేస్తున్నామని సృజన అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు పాల్గొని ప్రసంగిస్తూ..జిల్లాలోని మహిళా సమస్యలపై ప్రసంగించారు, మూసి ప్రక్షాళన పనులు ప్రారంభించాలని జిల్లాలో కొత్త పరిశ్రమలు నెలకొల్పి మహిళలకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు మహిళా ఉద్యమం ముందుకు తీసుకు వెళ్లాలని అన్నారు. ఈ సమావేశంలో మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జంగమ్మ,జిల్లా కార్యకలాపాల నివేదిక ప్రవేశపెట్టి మాట్లాడినారు.మహిళా సమాఖ్య నాయకులు వడ్లకొండ భారతమ్మ,ఆరే పుష్ప, మాటూరు జానమ్మ, మునుకుంట్ల నరసమ్మ,మాధవి, ఉపేంద్ర,లావణ్య పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన అనాజిపురం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో నవంబరు 09(నిజం చెపుతాం)

ఈనెల 7న సూర్యాపేటలో జరిగిన జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ అండర్ 17 ఖో–ఖో బాలురు మరియు బాలికల విభాగంలో పోటీల్లో భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు మంచి ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగవర్ధన్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.బాలుర విభాగంలో పదవ తరగతి విద్యార్థి గణేష్,బాలికల విభాగంలో పదవ తరగతి విద్యార్థిని అనుష మరియు తొమ్మిదవ తరగతి విద్యార్థిని శ్రీవల్లిలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ మంజులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం,అనాజిపురం గ్రామ మాజీ సర్పంచ్ ఏదునూరి ప్రేమలత మల్లేశం,గ్రామ పెద్దలు అభినందించారు.

కిష్టాపురం ,ఇప్పర్తి గ్రామంలో కుల గణన మరియు కుటుంబ సమగ్ర సర్వే

ఇంటింటికీ తిరిగి వివరాలు సేకరిస్తున్న ఏమ్యునరెటర్లు

మునుగోడు నవంబర్ 09 (నిజం న్యూస్): మునుగోడు మండలం కిష్టాపురం, ఇప్పర్తి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కుల గణన మరియు సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి తిరిగి ఎమ్యునరెటర్లకు పూర్తి వివరాలు అందించి వివరాలు నమోదు చేయించుకోవాలని అవగాహన కల్పిస్తున్న మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు ....ఈ కార్యక్రమంలో ఏమ్యునరేటర్లు పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, లిం %+దీ%గస్వామి, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు...

జింకల రామకృష్ణ ఆధ్వర్యంలో పాశికంటీ శ్రీనివాస్ కు ఘన సన్మానం

ఆలేరు నవంబర్ 9 (నిజం చెపుతాం)

తెలంగాణ చేనేత ఐక్యవేదిక కార్యవర్గంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన పాశికంటి శ్రీనివాస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా ఎన్నికైన సందర్భంగా శనివారం నాడు ఆలేరు పట్టణ మాజీ వార్డు సభ్యులు జింకల రామకృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో మొరిగాడి వెంకటేష్ గౌడ్,దాసి సంతోష్ నేత,పంతం కృష్ణ,పత్తి వెంకటేష్,బోడపట్ల రాజశేఖర్,బోడపట్ల సిద్దులు,నరా నవీన్,కేంగార్ల సాయి మణి తదితరులు పాల్గొన్నారు.

గౌరాయపల్లిలో కార్తీక మాస గోపూజ

యాదగిరిగుట్ట,నవంబర్9(నిజంచెపుతాం)

యాదగిరిగుట్ట మండలం గౌరాయిపల్లి గ్రామంలో కార్తీక మాసం,గోపాష్టమి సందర్భంగా శనివారం ఉదయం శ్రీ సీతారామ భక్త మార్కండేయ స్వామి ఆలయ ప్రాంగణంలో గోపూజ కార్యక్రమం విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.దేవాలయ అర్చకులు హరి వేదమంత్రాలతో గోవుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు,భజన భక్తులు,గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉద్యోగ ఉపాధ్యాయ ఉద్యమకారులతో మాట ముచ్చట కార్యక్రమం - నల్గొండలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, మాలోత్ దశరథ్ నాయక్

మిర్యాలగూడ నవంబర్ 9(నిజం న్యూస్) నల్గొండలో ఈరోజు నిర్వహించిన "ఉద్యోగ ఉపాధ్యాయ ఉద్యమకారులతో మాట ముచ్చట" కార్యక్రమంలో ప్రొఫెసర్ కోదండరాం, బంజారా ఉద్యోగుల సంఘం కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కోదండరాం రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు.కోదండరాం మాట్లాడుతూ, "తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేసినప్పటికీ నిరుద్యోగుల సమస్యలను టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు నిర్లక్ష్యం చేసింది. బీఆర్ఎస్ ప్రభుత్వం హామీలను అమలు చేయడంలో విఫలమైందని, నిరుద్యోగులకు తప్పుడు వాగ్దానాలు చేస్తూ వారికి భ్రమలు కలిగించింది అని విమర్శించారు.మలోత్ దశరథ్ నాయక్ మాట్లాడుతూ, నిరుద్యోగుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా ఉద్యోగ అవకాశాలను కల్పించాలి అని అభిప్రాయపడ్డారు.

తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఉద్యోగుల హక్కుల కోసం విద్యుత్ బీసీ సంఘం విజ్ఞాపన - ప్రొఫెసర్ కోదండరాం, ఎమ్మెల్సీకి వినతిపత్రం సమర్పణ

మిర్యాలగూడ నవంబర్ 9:(నిజం న్యూస్).

తెలంగాణ రాష్ట్ర విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం తరపున రాష్ట్రంలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న బీసీ ఉద్యోగులు తమ హక్కుల రక్షణ కోసం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం, ఎమ్మెల్సీ గార్కి వారి సాయం కోరుతూ వారు వినతిపత్రాన్ని సమర్పించారు.

వినతిపత్రంలో ముఖ్యాంశాలు:

1. కులగణన పారదర్శకత: తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న జనగణనలో కులగణనను ఎటువంటి అవకతవకలు లేకుండా పూర్తిగా పారదర్శకంగా నిర్వహించవలసిందిగా కోరారు.

2. బీసీ ఉద్యోగులకు రిజర్వేషన్లు: విద్యుత్ శాఖ, ఆర్టీసీ, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులైన బీసీ వర్గాలకు, ఎస్సీ, ఎస్టీ వర్గాల మాదిరిగా, పదోన్నతులలో రిజర్వేషన్లు కల్పించాలని కోరారు.3. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల మినహాయింపు: బీసీ వర్గాలకు అట్రాసిటీ కేసుల నుండి మినహాయింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.4. సీపీఎస్ రద్దు: ప్రభుత్వ ఉద్యోగులకు రిటైర్మెంట్ సమయంలో ఆర్థిక భద్రతను అందించేందుకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలన్న విజ్ఞప్తిని వ్యక్తం చేశారు.

5. ఆర్.టి.జన్ కార్మికుల గుర్తింపు: విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించి ఆయా రూల్స్ అమలుచేయాలని కోరారు.6. పెన్షన్ స్కీమ్: కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించేందుకు వేగంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ బీసీ సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మారం శ్రీనివాస్, గెజిటెడ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మసన శ్రీనివాస్, నల్గొండ జిల్లా బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రాపోలు పరమేష్, బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ దశరథ నాయక్ పాల్గొన్నారు.

స్వామివారిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

యాదగిరిగుట్ట,నవంబర్9(నిజంచెపుతాం)

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానాన్ని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పుల్లా కార్తీక్ శనివారం సందర్శించారు. అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. కోదాడ ఆలయంలో స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం వేద పండితులు వేదఆశీర్వచనం అందించగా ఈవో భాస్కరరావు స్వామివారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు.

సీఎం పర్యటనతో ఒరిగిందేమీ లేదు

- ప్రజా పాలన కాదు.. తెలంగాణ ప్రజలను హింసించే పాలన
- కెసిఆర్ ఆనవాళ్లు తుడిచే దమ్ము ధైర్యం రేవంత్ రెడ్డికి లేదు
- డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి

యాదగిరిగుట్ట,నవంబర్9(నిజంచెపుతాం)

యాదగిరిగుట్టలో సీఎం రేవంత్ పర్యటనతో ఒరిగిందేమీ లేదని, డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం యాదగిరిగుట్ట పట్టణంలో గొంగిడి నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రెండు గంటలు దేవాలయ,వైటీడీఏ అధికారులు కేసీఆర్ 95శాతం చేసినపనులకు రూ. 1200కోట్లు ఖర్చు చేసిన అంశాలను ప్రజంటేషన్ చేశారు.రూ.300కోట్లు కేటాయిస్తే పనులు పూర్తి అవుతాయని అధికారులు చెబితే సీఎం రేవంత్ కనీసం నోరు మెదపలేదు.గతంలో కేసీఆర్ 24సార్లు యాదగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయాన్ని సందర్శించి వందల కోట్లు బడ్జెట్ కేటాయించారు.కానీ సీఎం రేవంత్ రెడ్డి రెండు బడ్జెట్ లో రూపాయి కేటాయించలేదు. నిన్న ఆలయానికి వచ్చి పుళిహోర,దద్యోజనం తిని వెళ్లారే తప్ప బడ్జెట్ కేటాయించలేదు.కేసీఆర్ ఆనవాళ్లు తుడిచే దమ్ము, ధైర్యం రేవంత్ రెడ్డికి లేదు.ప్రపంచంలోనే గొప్ప ఆలయంగా యాదాద్రి ఆలయాన్ని కేసీఆర్ తీర్చిదిద్దారు.రాబోయే తరానికి కేసీఆర్ గొప్పగా నిర్మాణం చేసిన యాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయం తరతరాలు గుర్తుంటుంది.ప్రజాపాలన,ఇందిరమ్మ పాలన కాదు.. తెలంగాణ ప్రజలను హింసించే పాలన.యాదాద్రి ఆలయం,మూసీ వద్దకు వెళ్లె క్రమంలో ప్రతిపక్షాలను అరెస్టు ఎందుకు చేయించావు.యాదాద్రి ఆలయ పునః నిర్మాణంలో మిగిలిన పనులకు సీఎం రేవంత్ రెడ్డి డబ్బులు కేటాయించలేదు కానీ..లక్ష 50వేల కోట్లతో అభివృద్ధి చేస్తావా.కనీసం దేవాలయ పరిసరాలను పరిశీలించకుండా పారిపోయావు.అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తారని ఆశతో ఎదురు చూస్తే.. కనీసం రూపాయి కేటాయించలేదు.యాదాద్రి జిల్లా పై సీఎంకు ఎందుకింత వివక్ష అని ప్రశ్నించారు.కూలగొట్టుడు,కక్ష్య సాధింపు తెలిసినట్లు.కొత్త ప్రాజెక్టులు కట్టడం, నిర్మాణాలపై శ్రద్ధ లేదు.రేవంత్ రెడ్డి రాక్షస పాలనకు స్థానిల సంస్థల ఎన్నికల్లో ప్రజలు బట్టలుడదీస్తారు.ఉమ్మడి జిల్లాలో రైతుల ధాన్యం కొనుగోలుకు రైసు మిల్లులు కేటాయించలేదు.ఇప్పటికే 70శాతం రైతులు ప్రయివేట్ వ్యక్తులకు వడ్లు అమ్ముతున్నారు.కేసీఆర్ పాలనలో ఎంత దాన్యం కొన్నారు..ఇందిరమ్మ రాజ్యంలో కొనుగోలు ఎంత చేశారనే అంశం త్వరలోనే లెక్కలు చెబుతారు.ఉమ్మడి జిల్లాలో ఇప్పటి వరకు సన్న ధాన్యం కొనుగోలు చేయలేదు. తక్షణమే సన్నాలు కొనుగోలు చేయాలి.ఇకనైనా రేవంత్ రెడ్డికి మంచి బుద్ధినివ్వాలనిశ్రీస్వామిని కోరుకుంటున్నాం. యాదగిరిగుట్టను చిన్నజీయర్ స్వామి ఇచ్చిన సలహా మేరకు యాదాద్రి అంటే బాగుంటుందని చెప్పారు కానీ..యాదాద్రి అని ఏ జీవోలో లేదు.పరిపాలన అనుభవం లేక ఇక్కడికి వచ్చి యాదాద్రి పేరును యాదగిరిగుట్టగా మార్చినట్లు చెప్పి పోయారు.బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు పోలీసులు బాగున్నారు. ఇప్పుడు బాధపడుతున్నారు.తెలంగాణ జాతిపిత, పదేళ్ళు సీఎంగా ఉన్న కేసీఆర్ ను అసభ్యకరమైన బాషతో రేవంత్ రెడ్డి మాట్లాడటం అహంకారమైంది. రేవంత్ రెడ్డి నీ బాష,వ్యవహార శైలిని ప్రజలంతా గమణిస్తున్నారు.కేసీఆర్ ను టచ్ చేసే దమ్ము నీకు ఉందా రేవంత్ అంటు అగ్రహం వ్యక్తం చేశారు.రేవంత్ రాక్షస పాలన చేస్తుంటే కేసీఆర్ ప్రజల్లోకి రావాలని తెలంగాణ సమాజం అంతా కోరుకుంటుంది.రేవంత్ రెడ్డి వస్తే యాదాద్రి ఆలయం చేసిన ఖర్చు ఎంత,కాన్వాయ్,హెలికాప్టర్,పోలీస్ బందోబస్తుకు ఖర్చు ఎంతనో ప్రభుత్వం చెప్పాలి.గతంలో కాంగ్రెస్, టిడిపి ప్రభుత్వాలు యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధికి ఒక్క రూపాయి కేటాయించ లేదు. కానీ తెలంగాణాలో కేసీఆర్ సీఎం అయ్యాక 1200కోట్లు ఖర్చు చేశారు.గంధమల్ల ప్రాజెక్టుకు నిధులు కేటాయిస్తే ఇక్కడి ప్రజలు సంతోషించేవాళ్ళు.ఎక్కడ చూసిన రేవంత్ రెడ్డి రాక్షస పాలన కోసమే చర్చ జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య,సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి,యూత్ అధ్యక్షుడు ముక్కెర్ల సతీష్,కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ బాబా, నాయకులు కొన్యాల నర్సింహరెడ్డి, దావూద్,గుండ్లపల్లి వెంకటేష్,సీస శేఖర్,దండబోయిన వీరేశం,సీస నర్సింహ,గడ్డం చంద్రం,గ్యాదపాక క్రాంతి తదితరులున్నారు.

రాచకొండని పర్యటక కేంద్రంగా ప్రకటించాలి

డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పలపేల్లి బాలక్రిష్ణ

సంస్థాన్ నారాయణపురం నవంబర్9,(నిజం చెపుతాం):భారత ప్రజాతంత్ర యువజన సమైక్య నారాయణపురం మండల మహాసభ శనివారం రోజు దొంతగొని అమరేందర్ అధ్యక్షతన మండల మహాసభ నిర్వహించారు.ఈ మహాసభ కి ముఖ్యఅతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పలపేల్లి బాలకృష్ణ హాజరై మాట్లాడుతూ రాచకొండలో ప్రకృతి ఉన్నటువంటి రాచకొండని పర్యటక కేంద్రం ప్రకటించాలని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులకి ఉద్యోగాలు ఇస్తా అంటూ మోసం చేస్తున్నారని అన్నారు.అదే విధంగా రానున్న రోజుల్లో విద్యా వైద్యం,ఉపాధి కోసం డివైఎఫ్ఐ చేసే పోరాటంలో యువతి,యువకులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు,సుర్వి కిరణ్,డివైఎఫ్ఐ మండల నాయకులు గాజుల మహేష్ ముప్పిడి శ్రీకాంత్,సుక్క స్వామి,ముప్పిడి వెంకటేష్,చెరుకు వెంకటేష్ సుర్వి మహేందర్,మల్లెపెల్లి సతీష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో బాధపడుతూ మ్యాక్స్ కేర్ ఏకశిలా హాస్పిటల్ చికిత్స పొందుతున్న శ్రీనివాస్

-తోటి ఉద్యోగురాలి భర్త మెరుగైన వైద్యం కోసం 20వేల రూపాయాలు ఆర్థిక సాయం చేసిన వైద్య సిబ్బంది.

మానవత్వం చాటుకున్న తోటి ఉద్యోగస్తులు

మోటకొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

మోటకొండూరు: నవంబర్ 09(నిజం చెపుతాం)

యాదాద్రి జిల్లా మోటకొండూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని నాంచారిపేట ఉపకేంద్ర కాటేపల్లి గ్రామంలో నివసిస్తూ నిర్మల రెండవ ఏ.ఎన్.ఎంగా ఆరోగ్య విధులు నిర్వహిస్తున్నది. వారి భర్త శ్రీనివాస్ కు తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. చివరకు మ్యాక్స్ కేర్ ఏకశిలా హాస్పిటల్ హనుమకొండలో ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు. ఆర్థిక పరిస్థితులు అంతంత మాత్రమే ఉన్న నిర్మల కుటుంబ ఆర్థిక పరిస్థితి గమనించి మోటకొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది మన వంతుగా ఆపదలో అవసరం ఉన్నప్పుడు తమకు చేతనైనంత సహకారం అందిద్దాము అని వారు అందరూ అనుకొని గూగుల్ పే ఫోన్ పే ద్వారా 20వేల రూపాయలను నిర్మల భర్త మెరుగైన వైద్యం కోసం అందించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిర్మల భర్త శ్రీనివాస్ గారు ఆరోగ్యంగా తిరిగి రావాలని ఆ దేవుని కోరుతూ...ఇంకా ఎవరైనా దాతలు ఆర్థిక సాయం అందించగలరు ఈ గూగుల్ పే నెంబరు 9908232012 భావండ్ల పెల్లి నిర్మలకు పంపగలరని కోరారు. ఈ ఆర్థిక సాయం అందించిన వైద్య సిబ్బందికి, ఆరోగ్య కార్యకర్తలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యా అధికారి విజయ్,హెచ్.ఇ.ఓ నరసింహ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

ఓధాన్యం కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలం.. సట్టు తిరుమలేష్

రాజాపేట,నవంబర్9 (నిజంచెపుతాం)

రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు పూర్తిగా విఫలమైందని రాజాపేట బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తిరుమలేష్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు సక్రమంగా చేయక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సోనియా అల్లుడి కోసమే మూసి ప్రాజెక్ట్ అని దానిపై ఉన్న శ్రద్ధ రైతులపై లేదని, రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని కోనే దిక్కు లేదని ఎద్దేవా చేశారు. పెట్టుబడి సాయం కింద ఇంతవరకు రైతు భరోసా ఇవ్వలేదని, రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయలేదని విమర్శించారు. ఇది ప్రజా ప్రభుత్వం కాదని తెలంగాణ ప్రజలను హింసించే ప్రభుత్వమే అన్నారు.

ధాన్యం మద్దతు ధరకు తక్కువ కొంటే కఠిన చర్యలు.. ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ నవంబర్ 9 (నిజం న్యూస్)

ఈరోజు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం నందు నల్గొండ జెసి లిశ్రీనివాస్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ లినారాయణ అమిత్ తో కలసి శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి .. ధాన్యం కొనుగోలు విషయం పై మిర్యాలగూడ రైస్ మిల్లరర్స్ తో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది...ఈ సమావేశంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ప్రభుత్వ మద్దతు ధర కంటే తక్కువ ధరకు కొనుగోలు చేసిన రైస్ మిల్ పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.. ధాన్యం రకాన్ని , మరియు తేమ శాతాన్ని బట్టి మద్దతు ధర కంటే తగ్గకుండా ధరలను నిర్ణయించాలని మిల్లర్స్ కి సూచించారు.. అలాగే రైతులు కూడా ధాన్యం తేమ విషయంలో గానీ ధర విషయంలో గాని ఎలాంటి సందేహాలు ఉన్నా కూడా మీకు అందుబాటులో అగ్రికల్చర్ అధికారులు, మేము ఉంటాము.. మాకు తెలియజేయండి మేము మీ తరుపున మిల్లుకు వచ్చి చెక్ చేస్తామని అన్నారు.. రైతులు కూడా ఎవ్వరూ తొందర పడకండి ధాన్యం మిల్లర్స్ కొనుగోలు చేయకపోతే ఐకెపి సెంటర్స్ లో తీసుకెళ్ళండి అక్కడ అన్ని రకాల ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయడంతో పాటు సన్న రకం వోడ్లకు 500 రూపాయల బోనస్ కూడా ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు.... ధాన్యం కొనుగోలు విషయంలో మీడియటర్స్ నీ నమ్మి రైతులు మోసపోకండి నేరుగా మిల్లర్ తో గాని ఐకెపి సెంటర్ లో గాని అమ్ముకోవాలని అన్నారు...అలాగే ధాన్యం కొనుగోలు విషయంలో ఎవరు ఎలాంటి అసత్య ప్రచారాలు చేసి రైతులను బయందోనలకు గురి చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు... ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అధికారులు , పౌర సరఫరాల శాఖ అధికారులు, ఎమ్మార్వో రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు..

ఆపరేషన్ చెబుత్ర లో భాగంగా మిర్యాలగూడ పట్టణంలో డీఎస్పీ కె. రాజా శేఖర్ రాజు ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు

మిర్యాలగూడ, నవంబర్ 9 (నిజం న్యూస్). ఆపరేషన్ చెబుత్రలో భాగంగా మిర్యాలగూడ డీఎస్పీ కె. రాజా శేఖర్ రాజు గారి ఆధ్వర్యంలో నిన్న అర్ధరాత్రి 5 ప్రదేశాలలో ఒకేసారి అకస్మాత తనిఖీలు నిర్వహించారు. మిర్యాలగూడ పట్టణంలోని అనుమానాస్పద ప్రాంతాలలో రాత్రి సమయంలో ఆకస్మిక తనిఖీలు జరిపి, అనుమానాస్పదంగా రోడ్లపై తిరుగుతున్న 32 వాహనాలను మరియు 42 మంది వ్యక్తులను పట్టుబడడమైనది.వాహనాల డాక్యుమెంట్లను ఖచ్చితంగా పరిశీలించి, సరైన పత్రాలు లేని వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవడమైనది. అనుమానిత వ్యక్తులకు కౌన్సెలింగ్ కూడా అందించి, రాత్రి సమయంలో అవసరం లేకుండా రోడ్లపై తిరగడం వంటి ఆచరణల పట్ల వారిని అవగాహన కల్పించారు.ఈ ఆపరేషన్‌లో మిర్యాలగూడ వన్ టౌన్, టూ టౌన్, రూరల్ పీఎస్ ఇన్స్పెక్టర్లు మరియు వారి సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని, పట్టణంలో శాంతి భద్రతలను పరిరక్షించే దిశగా చర్యలు చేపట్టడం జరిగింది.

చేప పిల్లల పంపిణీలో నిబంధనలు పాటించని కాంట్రాక్టర్

సైజు పెరగక ముందే చెరువులోకి చెప పిల్లల్ని వదులుతున్న అధికారులు.

జిల్లా మత్స్య సహకార సంఘం ప్రమోటర్ వీరయ్య

నేరేడుచర్ల నవంబర్ 9(నిజం చెపుతాం న్యూస్):

రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న చేప పిల్లల పంపిణీలో నిబంధనలు పాటించని కాంట్రక్టర్పై చర్యలు తీసుకోవాలని జిల్లా మత్స్య సహకార సంఘం ప్రమోటర్ పేరబోయిన వీరయ్య అన్నారు. శనివారం స్థానిక విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మత్స్యశాఖ సోసైటీలను ప్రోత్సహించేందుకు నాణ్యమైన ఉచిత చేప పిల్లలను పంపిణీ చేయాలని కాంట్రాక్టర్కు అప్పగించిందన్నారు. కాని నిబంధనల ప్రకారం అందించాల్సిన చేప పిల్లలను అందిచకుండా అప్పుడే పుట్టిన చిన్న చిన్న పిల్లలను అందిస్తున్నారని, 10వేల చేప పిల్లలను అందిచాల్సి ఉండగా కేవలం వెయ్యి పిల్లలను అందిస్తూ మోసం చేస్తున్నారని విమర్శించారు. సోసైటీ సభ్యులు స్వంతంగా కొనుగోలు చేసి తీసుకవస్తున్న చేప పిల్లలు మంచిగా ఉన్నాయని, కాంట్రాక్టర్ పంపిణీ చేసే చేప పిల్లలు మొత్తం నాణ్యతలోపంగా ఉన్నాయని తెలిపారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకోని ఇండెంట్లో ఉన్న సైజు, రకాలు, పంపిణీ చేయాల్సిన సంఖ్య ప్రకారం చేప పిల్లలు అందిచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

వనభోజన మహోత్సవం ఏర్పాట్లు పరిశీలించిన కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్నేని బాబు

కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం కోదాడ వనభోజన మహోత్సవాలకు తరలిరావాలి-రేపు ఆదివారం ద్వారకుంట సమీపంలోని ఎర్నేని వెంకటరత్నం బాబు మామిడి తోటలో వనభోజన మహోత్సవ ఏర్పాట్లు పూర్తి- కోదాడ నియోజకవర్గం, మేళ్లచెరువు మండలం కమ్మ కుటుంబ సభ్యులకు ఆహ్వానం-

కోదాడ, నవంబర్ 09(నిజం చెపుతాం)కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నేడు ఆదివారం నిర్వహిస్తున్న కార్తీకమాస వనభోజన మహోత్సవాలకు కోదాడ నియోజకవర్గ మేళ్లచెరువు మండల గ్రామాల కమ్మ కుటుంబ సభ్యులు తరలిరావాలని కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్నేని బాబు పిలుపునిచ్చారు శనివారం కోదాడ మండలం ద్వారకుంట సమీపంలోని ఎర్నేని వెంకటరత్నం బాబు మామిడి తోటలో వనభోజన మహోత్సవ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మికతకు ప్రతీకగా ఉన్న కార్తీక మాసంలో వనభోజన మహోత్సవంలో పాల్గొని భగవంతుని ఆశీస్సులు అందరూ పొందాలని కోరారు పూజా కార్యక్రమాలకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. లోక కళ్యాణం కోసం ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని జరిగే వనభోజనం మహోత్సవం లో కమ్మ సహోదరులు ఐక్యంగా పాల్గొని సమాజానికి ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు

కేసీఆర్ ఆనవాల్లు చెరిపే సత్తా రేవంత్ కు లేదు

నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షులు పల్లెపంగనాగరాజు.

నేరేడుచర్లనవంబర్ 9(నిజం చెపుతాం న్యూస్): ప్రాణాలు లెక్క చేయకుండా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆనవాల్లు కానరాకుండా చేసే సత్తా సీఎం రేవంత్ రెడ్డికి లేదని హుజూర్నగర్ నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు పల్లెపంగ నాగరాజు అన్నారు. శనివారం బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. గత పది సంవత్సరాలు కేసీఆర్ పాలనలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అమలైన మామీలు ప్రతి ఇంటికి చేరాయని అన్నారు. కేసీఆర్ పాలనలో దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో తెలంగాణ ఉందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా నిత్యం డైవర్షన్ పాలిటిక్స్ పేరుతో ప్రజలని మభ్య పెట్టడం సరికాదన్నారు. మిల్లర్లు సిండికేట్ గా మారి ధాన్యం కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోని రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేసే విధంగా చూడాలని కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుపులేటి నర్సింహారావు, సోషల్ మీడియా నియోజకవర్గ ఇంచార్జి నాగార్జున, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు లావుడ్య శ్రీను నాయక్, జిల్లా సోషల్ మీడియా సభ్యులు బచ్చలకూరి నాగశేఖర్, నాగులవంచ వాసు, కొత్త నాగయ్య గరిడేపల్లి మండల సోషల్ మీడియా కార్యదర్శి తెల్లబాటి నరేశ్ తదితరులు ఉన్నారు.

వరుస దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్ నేరస్తుడు గోదావరి జిల్లాకు చెందిన కోండేపూడి రామకృష్ణ, ఉదయంపూట సైకల్ పై తిరుగుతూ రిక్కి చేసి తాళం వేసి ఉన్న ఇండ్లను టార్గెట్ చేసేవాడు.



సూర్యాపేట్ ప్రతినిధి నవంబర్ 9 నిజం చెపుతాం న్యూస్

రాత్రి సమయంలో ఇనుప రాడ్డు , స్క్రూ డ్రైవరు తో తాళం పగలకొట్టి దొంగతనాలు చేస్తాడు. గతంలో దిల్సుఖ్ నగర్, మేడిపల్లి, సరూర్ నగర్, భూత్ పూర్ పోలీసు స్టేషన్లలో 40 కి పైగా కేసులు.చర్లపల్లి సెంట్రల్ జైల్ హైద్రాబాద్ నందు 2.5 సం.లు జైల్ జీవితం. జూన్ నెలలో కుడకుడ పి ఎన్ ఆర్ టౌన్ షిప్ లో బంగారు కడియం, తొమ్మిది బంగారు ఉంగరాలు, ఒక బంగారు చైన్ దొంగలించాడు.జులై మొదటి వారంలో జి ఎం ఆర్ టౌన్ షిప్ లో బంగారు హారం, బంగారు నల్లపూసల గొలుసు, బంగారు చైన్ లు 2, చంప చరాలు, బంగారు చెవి రింగులు, బంగారు మాటిలు. చిన్న పిల్లల చేతి కడియాలు, 10 చిన్న పిల్లల ఉంగరాలు. బంగారు ఉంగరం, నగదు 6000 వేల రూపాయలు దొంగలించినాడు.31-10-2024 రోజు వజ్ర టౌన్ షిప్ 4,500 వందల రూపాయలు దొంగతనం.09-11-2024 రోజు ఉదయం 10.00 గంటలకు జనగాం క్రాస్ రోడ్డు వద్ద.రూరల్ ఎస్.ఐ తన సిబ్బందితో కలిసి పట్టుబడి చేశారు. అతని వద్దనుండి మొత్తం 117.318 గ్రాముల బంగారం. 1,20,000/- వేల రుపాయలు నగదు రికవరీ చేయనైనది.

ఎర్ర జెండా రాజ్యం రావడం ఖాయం సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి....

పెన్ పహాడ్ ప్రతినిధి నవంబర్ 8 నిజం చెప్పుతాం:

భవిష్యత్తు కమ్యూనిస్టులదే....

పెట్టుబడిదారీ విధానం పతనం కాక తప్పదు... సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

దేశ భవిష్యత్తు కమ్యూనిస్టులపై ఆధారపడి ఉందని, రానున్న రోజుల్లో ఎర్ర జెండా కు పూర్వ వైభవం రావడం ఖాయమని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. శనివారం పెన్ పహాడ్ మండల%శీ%లింగాల గ్రామంలో జరిగిన సిపిఎం పార్టీ మండల 8వ మహాసభకు మహాసభలకుసిపిఎం మండల కమిటీ సభ్యులు గూ%శీ%జా వెంకటేశ్వర్లు, నెమ్మాది లక్ష్మి అధ్యక్ష వర్గంగా వ్యవహరించిన ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూపెట్టుబడి దారి విధానంపతనం కాయం అనిఅన్నారు. కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు పెద్దలకు అనుకూలమైనటువంటి నిర్ణయాలు చేస్తూ పేదలను విస్మరిస్తున్నారని వారు విమర్శించారు. ఈ మహాసభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు ,మట్టి పెళ్లి సైదులు, చెరుకు ఏకలక్ష్మి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులుదండ వెంకట్ రెడ్డి,వేల్పుల వెంకన్న, వీరబోయిన రవి,దానియకుల శ్రీకాంత్, చిన్నప%శీ%గా నరసయ్య,సిపిఎం మండల కార్యదర్శి ర ణ పంగా కృష్ణ,సిపిఎం పట్టణ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్, మండల కమిటీ సభ్యులు, గుంజ వెంకటేశ్వర్లు,మడ్డి అంజిబాబు, నెమ్మాది అడివయ్యా, ఇరుగు రమేష్, నెమ్మాది లక్ష్మి, ఐయిత పోయిన సత్యం,లక్కపాక ముత్తయ్య,కొండేటి రాములు, ధనియాకుల శ్రీనివాస్, బొమ్మిరెడ్డి గోపిరెడ్డి, రణపంగా బుచ్చి రాములు, కొండమీది రాములుతదితరులు పాల్గొన్నారు.

సిపిఐ(ఎం) పెన్ పహాడ్ మండల కార్యదర్శిగా గుంజ వెంకటేశ్వర్లు

పెన్ పహాడ్ ప్రతినిధి నవంబర్ 8 నిజం చెపుతాం:

సిపిఐ(ఎం) పెన్ పహాడ్ మండల కార్యదర్శిగా గుంజ వెంకటేశ్వర్లు ఏకగ్రీవ ఎన్నిక జరిగినట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు తెలిపారు. మండల పరిధిలోని దుపహాడ్ గ్రామానికి చెందిన ఆయన ఎందరో నాయకులు స్వలభాల కోసం ఎన్నో పార్టీలు మారినా నమ్మిన సిద్ధాంతాల కోసం కట్టుబడిన వ్యక్తికి మండల కార్యదర్శి పదవి దక్కడం గొప్ప విషయమని, ఎన్నోసార్లు పార్టీ మారాలని తనపై, తన కుటుంబ సభ్యులపై ఒత్తిడి పెంచిన దొంగ కేసులు ఎన్నో పెట్టిన వెన్ను చూపకుండా, మహనీయులు చూపిన భాటలో నేడు కూడా సాగుతున్న గుంజ వెంకటేశ్వర్లుకు పదవి ఇవ్వటం ఆయన నిబద్ధతకు దక్కిన గౌరవమని గ్రామస్థులు అభిప్రాయ పడ్డారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పార్టీ తనపై పెట్టిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని అన్నారు. రాష్ట్ర, జిల్లా కమిటీల పిలుపు మేరకు ఉద్యమంలో మండలం నుండి ముందుండి పాల్గొంటానని, కార్మిక, కర్షక, రైతుల సమస్యలపై తన గళం వినిపిస్తానని, వారి తరపున పోరాటాలు చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా, మండల కమిటీ సభ్యులు, గ్రామస్థులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

వీధి కుక్కల బెడద తీవ్రత

17 వ వార్డులో వీధి కుక్కలను పట్టించిన కౌన్సిలర్ చింతలపాటి భరత్ మహాజన్

సూర్యాపేట్ ప్రతినిధి నవంబర్ 9 నిజం చెపుతాం న్యూస్

గత కొంతకాలంగా 17వ వార్డు నందు వీధి కుక్కల బెడద తీవ్రతరం కావడంతో ప్రజలనుంచి వచ్చిన విజ్ఞప్తులను అనుసరించి శనివారం రోజున వార్డు కౌన్సిలర్ చింతలపాటి భరత్ మహాజన్ సంబంధిత మున్సిపాలిటీ డిపార్ట్మెంట్ లతో మాట్లాడారు. కౌన్సిలర్ విజ్ఞప్తి మేరకు ఏజెన్సీ (కుక్కలు పట్టుకుని తీసుకువెళ్లే) వారిద్వారా చింతలచెరువు పాఠశాల మరియు అంబేద్కర్ నగర్ వివిధ చౌరస్తాలో గల 30 పైగా వీధి కుక్కలను మున్సిపల్ సిబ్బంది సహాయంతో ఏజెన్సీ వారు పట్టుకు వెళ్ళారు. వార్డులో సమస్యల పై తక్షణమే స్పందించి వీధి కుక్కల బెడద నుండి వార్డు ప్రజలను కాపాడిన కౌన్సిలర్ చింతలపాటి భరత్ మహాజన్ కు వార్డు ప్రజలు ధన్యవాదములు తెలిపారు.

దేశ అభివృద్ధిలో న్యాయవాదుల పాత్ర ఎంతో కీలకం

చట్టాలపై అవగాహన ఉన్నప్పుడే కేసులు సత్వర పరిష్కారం అవుతాయి

సూర్యాపేట్ ప్రతినిధి నవంబర్ 9 నిజం చెపుతాం న్యూస్

నూతన చట్టాలపై న్యాయవాదులకు అవగాహన కల్పించిన జిల్లా లీగల్ సెల్ సర్వీస్ అథారిటీ కార్యదర్శి పి శ్రీవాణి

వ్యక్తి ఎదిగినప్పుడు సమాజం ఎదుగుతుందని సమాజం ఎదుగుదలతో దేశ అభివృద్ధి జరుగుతుందని అలాంటి అభివృద్ధిలో న్యాయవాదుల పాత్ర ఎంతో కీలకమని జిల్లా లీగల్ సెల్ సర్వీస్ అథారిటీ కార్యదర్శి పి. శ్రీవాణి అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జెకె రెసిడెన్సీలో సీనియర్ న్యాయవాది కె.వి. రామలింగారెడ్డి ప్రాంగణంలో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన చట్టాలపై అవగాహన సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఐఏఎల్ జాతీయ జనరల్ సెక్రటరీ బొమ్మగాని ప్రభాకర్ మాట్లాడుతూ జాతీయ ఉద్యమంలో1947 పూర్వం ఆ తర్వాత తెలంగాణ సాధన కోసం జరిగిన పోరాటంలో న్యాయవాదుల పాత్ర కీలకమని ఆయన అన్నారు. పేద ప్రజల రక్షణ కోసం ఐ ఏ ఎల్ పోరాటం చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ దుస్స జనార్ధన్, కెవిఎల్, విద్యాసాగర్ రెడ్డి, నూకల సుదర్శన్ రెడ్డి, గుడిపూడి వెంకటేశ్వర్ రావు, నాతి సవేందర్, బొమ్మగాని శ్రీనివాస్, తాళ్లపల్లి సత్యనారాయణ, తొగిటి మురళి, గుగులోతు రాజారాం, గుండ్రాల అశోక్, జటంగి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ పిల్లే, వి వెంకటేశ్వరరావు, రాధాకృష్ణ, అసంతల సందీప్, పాటు పెద్ద ఎత్తున న్యాయవాదులు పాల్గొన్నారు.

కేసీఆర్ ను దూషించడం రేవంత్ నీచ సంస్కృతికి నిదర్శనం

ప్రజలు తిరగబడే రోజు దగ్గరలోనే ఉంది

కేసీఆర్ కు క్షమాపణ చెబితేనే ప్రజలు రేవంత్ ను క్షమిస్తారు

పేటలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసిన బీఆర్ఎస్ శ్రేణులు

సూర్యాపేట్ ప్రతినిధి నవంబర్ 9 నిజం చెపుతా%శీ% న్యూస్

మూసీ పర్యటనలో భాగంగా సంఘం గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డితో పాటు మంత్రులు తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులపై నోరు పారేసుకోవడాన్ని బీఆర్ఎస్ శ్రేణులు తీవ్రంగా నిరసిస్తూ శనివారం స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడుతూ ముక్యమంత్రి రేవంత్రెడ్డి నేడు అనుభవిస్తున్న పదవి కేసీఆర్ తేచ్చినదే అన్నారు. ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేసి తెలంగాణ సాధించుకొని, సాధించుకున్న తెలంగాణాను సుభిక్షంగా ఉంచిన కేసీఆర్ పై దుర్భాషలాడడం రేవంత్రెడ్డి నీచ సంస్కృతికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, మాజీ జడ్పీటీసీ జీడి భిక్షం, పట్టణ పార్టీ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ, పెన్పహాడ్, ఆత్మకూర్.ఎస్ మండల పార్టీల అధ్యక్షులు తూడి నర్సింహ్మారావు, దొంగరి యుగందర్, నాయకులు బత్తుల రమేష్, ఆకుల లవకుశ, గండూరి కృపాకర్, బత్తుల జాని, ఎస్.కె.రఫీ, చింతలపాటి మధు, చక్రహరి నాగరాజు, మోత్కూరి సందీప్, గుడిసె శేకర్, రఫీ, బత్తుల ప్రసాద్ తదితరులు ఉన్నారు.

మొల్లమాంబ విగ్రహం కూల్చడం నీచమైన చర్య

కోదాడ, నవంబర్ 09(నిజం చెపుతాం)

మొల్లమాంబ విగ్రహం కూల్చడం నీచమైన చర్యని కుమ్మరి సంఘం నాయకులు మామిడి రామారావు చలిగంటి రామారావు అన్నారు శనివారం పట్టణం లో పబ్లిక్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు కుమ్మర్లను ఆర్థికంగా రాజకీయంగా వృత్తిపరంగా అనేక రకాలుగా వెలుగులోకి రాకుండా చూస్తున్నారని ఘాటుగా విమర్శించారు ప్రస్తుతం వృత్తి కనుమరుగై పోయింది వాళ్ల ఉనికి కోసం ఆయా గ్రామాల్లో పట్టణాల్లో మేలమాంబ విగ్రహాలను ఏర్పాటు చేసుకుందామని వాటి దిమ్మలను కూడా తొలగించి వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గ హాలియా మండల కేంద్రంలో తొలి తెలుగు మహిళ కవియత్రి మొలమాంబ విగ్రహ ఏర్పాటు చేయుటకు నిర్మించిన దిమ్మెలను మున్సిపాలిటీ అధికారులు కూల్చివేయడం హేయమైన చర్య ఒకవైపు బీసీ కుల గాన పేరుతో ప్రభుత్వం బీసీల పేరుతో బీసీల మీద ప్రేమ చూపిస్తూ నటిస్తూ మరో వర్గం బీసీలను అనగదొక్కే విధంగా చేయడం సరికాదని దిమ్మ కూల్చే విషయంలో పాల్గొన్న అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని లేకపోతే ఈ ప్రభుత్వం బీసీలకు వ్యతిరేకతగా ముద్ర వేయించుకుంటుందని తెలిపారు కుమ్మర్లను తొక్కలని చూస్తే ప్రభుత్వంపై వ్యతిరేక చర్యలు పోరాటాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రామారావు, చలిగంటి ప్రసాద్, చలిగంటి దామోదర్, చలిగంటి వెంకట నరసయ్య, గుడిమెట్ల రామకృష్ణ, సలిగంటి నాగ రాజు, కొల్లుచలం నరేష్, చలిగంటి రంగా, పొనుగోటి శివ, అఖిల్ పలువురు కుమ్మరలు పాల్గొన్నారు.

ముగిసిన కృతజ్ఞతార్పణ కూటములు

పెన్ పహాడ్ ప్రతినిధి నవంబర్ 8 నిజం చెబుతాం:

మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో ఎల్జేఆర్ మెమోరియల్ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో స్థానిక పాస్టర్ గంటేపంగు ఇమ్మానుయేల్ ఆధ్వర్యంలో మూడు రోజులుగా నిర్వహించిన 28వ వార్షికోత్సవ కృతజ్ఞతార్పణ కూటములు శనివారం ముగిశాయి. ఈ సందర్భంగా చివరి రోజు ముఖ్య ప్రసంగికులుగా సూర్యాపేట సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ పాస్టర్ ప్రభుదాసు విచ్చేసి దైవ సందేశం అందించారు. ఆయన మాట్లాడుతూ ఎల్జేఆర్ మెమోరియల్ తెలుగు బాప్టిస్ట్ చర్చ్ వారు 28 సంవత్సరాల వార్షికోత్సవ వేడుకలు నిర్వహించుకోవడం అభినందనీయమని అన్నారు. దేవుని దీవెనలు అందరిపై ఉండాలంటే ఆయన చెప్పిన మార్గంలో నడవాలని తెలిపారు. దేవుడు ఆశీర్వదించిన కొలది తన సన్నిధికి కృతజ్ఞత కలిగి జీవించాలని కృతజ్ఞత అర్పణలు చెల్లించాలని పేర్కొన్నారు. అనంతరం పాస్టర్ ప్రభుదాసు సంఘ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాస్టరమ్మ గంటేపంగి రజిని ఇమ్మానుయేల్, సంఘ అధ్యక్షులు మేకల యోహాన్, ఉపాధ్యక్షులు గుగ్గిళ్ళ పీటర్, సెక్రటరీ నన్నెపంగ నవీన్,ట్రెజరర్ మాతంగి ప్రవీణ్, సంఘ పెద్దలు నన్నెపంగ సైదయ్య, గుగ్గిళ్ళ మత్తయ్య, మేకల ఇసాక్, సామేలు, సందీప్ రాజ్, నన్నెపంగ శ్రీను, గుగ్గిళ్ళ విజయ్, భగత్, సతీష్, సూర్యాపేట సంఘ అధ్యక్షులు జాన్ సుమిత్ర, స్త్రీలు ఇంజమూరి నాగమణి ,మణెమ్మ, రూతు, విజయ, కళమ్మ, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

దేశవ్యాప్తంగా జనగణన లో కులగణన చేపట్టాలి

బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు డిమాండ్

సూర్యాపేట ప్రతినిధి నవంబర్ 9 నిజం చెపుతాం న్యూస్

మరికొద్ది నెలల్లో కేంద్రం చేపట్టబోయే జనగణనలో కుల గణన చేపట్టాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నాడు ఆయన గరిడేపల్లి మండల కేంద్రంలో విడుదల చేసిన పత్రిక ప్రకటనలో.. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం పచ్చి బీసీ వ్యతిరేక ప్రభుత్వమని కులగణన చేయాలని అనేక సంవత్సరాలుగా బీసీ సంఘాలు దేశవ్యాప్తంగా అనేక రూపాల్లో ఆందోళన చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడం వల్ల అది నెరవేరడం లేదని దేశ జనాభాలో సుమారు 70 కోట్లకు పైగా బీసీలు ఉన్నారని వారికోసం ఒక ప్రత్యేక మంత్రిత్వ శాఖలు ఏర్పాటు చేయాలని బీసీ సంఘాలు స్వయంగా ప్రధానమంత్రి కి వినతిపత్రం ఇచ్చినప్పటికీ పట్టించుకున్న పాపాన పోలేదని, బిసి వ్యక్తి ప్రధానమంత్రి ని అని చెప్పుకోవడం ఆత్మవంచనే అవుతుందని, ఆయన ప్రధానమంత్రిగా అయ్యేనాటికి ఆయనఓసీ కులస్తుడని తన అధికారాన్ని అడ్డంపెట్టుకొని ప్రధాన మంత్రి అయిన తర్వాత బీసీలోకి తన కులాన్ని మార్చుకున్నారని, అందువల్లనే ఆయనకు బీసీల పట్ల ప్రేమాభిమానాలు లేవని ఆయన అన్నారు.

కులగణన కార్యక్రమంలో భాగంగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే

కార్యక్రమం ,తెలంగాణా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ ఉపాధ్యక్షులు ,మాజీ మంత్రివర్యులు ,సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి టైగర్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశానుసారం, సూర్యాపేట స్థానిక 37 వ వార్డు లో ఈ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించిన 37 వార్డు కౌన్సిలర్ ,సూర్యాపేట జిల్లా యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బైరు శైలేందర్ గౌడ్

సూర్యాపేట్ ప్రతినిధి నవంబర్ 9 నిజం చెపుతా%శీ% న్యూస్

ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా సేవాదళ్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆలేటి .మాణిక్యం,కౌన్సిలర్ జహీర్ అంగన్వాడీ సిబ్బంది ,37 వ వార్డు నాయకులు ,తదితర ప్రభుత్వ సిబ్బంది పాల్గొన్నారు

చదువుల తల్లి గౌతమికి 5001 రూపాయిలు అందజేత

తుంగతుర్తి ప్రతినిధి నవంబర్ 9 నిజం చెపుతాం

తుంగతుర్తి సహకార సొసైటీ సీఈఓ వందనపు వెంకటేశ్వర్లు తన భార్య కీర్తిశేషులు వందనపు పద్మ జ్ఞాపకముతో చదువుల తల్లి వెంపటి గ్రామానికి చెందిన గౌతమికి తన వంతు సహాయంగా 5001రూపాయలు ఆర్థిక సాయం అందించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. రానున్న రోజుల్లో కష్టపడి చదివి డాక్టర్ గా వచ్చి పేద ప్రజలకు సాయం చేయాలని మనసారా కోరారు.

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని ఆకస్మికంగా పరిశీలించిన కలెక్టర్

హుజూర్ నగర్ నవంబర్ 9 నిజం చెపుతాం

ప్రభుత్వ సూచనల ప్రకారం సమాచారాన్ని సేకరించాలి

స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమాన్ని అర్హులు వినియోగించుకోవాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

జిల్లా కలెక్టర్ తేజస్ హుజూర్నగర్ పట్టణంలోని మున్సిపల్ పరిధిలో గల 18 వ వార్డుల జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు ప్రభుత్వం అత్యంత ప్రతిషాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటిని సర్వేలో తమ వివరాలను నమోదు చేసుకోవాలని ప్రజలకు సూచించారు సర్వే చేసే ప్రభుత్వం సూచించిన నమూనా ప్రకారం ఖచ్చితమైన సమాచారం సేకరించాలని విధులలో ఎలాంటి వలసత్వ వహించకుండా సర్వే నిర్వహించాలన్నారు ప్రభుత్వ సూచనల ప్రకారం ప్రత్యేక ప్రణాళికను రూపొందించి సర్వే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో, మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్,ఎన్యుమనెటర్స్, సూపర్వైజర్స్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి చేరినప్పుడే అభివృద్ధి..

గ్రామాల్లో సర్వేను ప్రతి ఒక్కరు సహకరించాలి

ఎమ్మెల్యే మందుల సామేలు

తుంగతుర్తి ప్రతినిధి నవంబర్ 9 నిజం చెపుతాం

ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు అందించాలనే లక్ష్యంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని చేపట్టిందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. శనివారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి సమీపంలోని ఇళ్ల వద్దకు సిబ్బందితో కలిసి వెళ్లి సర్వే స్టిక్కర్లను అతికించి స్థానిక ప్రజలకు పలు ప్రశ్నలు వేసి కుటుంబ వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వ అధికారులు వచ్చి చేస్తున్న సర్వేన ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. సర్వే తోనే నిజమైన లబ్ధిదారుడు ఎంపిక కావడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దయానంద్ ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, ఉపాధ్యక్షుడు చింతకుంట్ల వెంకన్న, గ్రామ కార్యదర్శి దుండి రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్ట గడుపుల అనుక్, ప్రవీణ్ రెడ్డి, పెద్దబోయిన అజయ్, కలకోట్ల మల్లేష్, దాయం ఝాన్సీ రాజిరెడ్డి, చింతకుంట్ల బాబు,దాసరి శ్రీను, కొండ రాజు, తడకమల్ల రమేష్,కొమ్ము జోహార్, అంగన్వాడి టీచర్లు, ఎనిమిరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు సమగ్ర వేతన చట్టం అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనవి

హుజూర్ నగర్ నవంబర్ 9 నిజం చెపుతాం

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర వేతన చట్టం చేయటంలో పూర్తిగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి విమర్శించారు హుజూర్ నగర్ మండలం వేపల సింగారం గ్రామం రామాలయం గుడి వద్ద గ్రామీణ హమాలీల కమిటీ సమావేశంలో పాల్గొని రోషపతి మాట్లాడుతూ గ్రామీణ హమాలీ ఎగుమతి దిగుమతి కాటా రెట్లు మరియు అలవెన్స్ పెంచాలని ఈనాడు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా మండలం లోని ధాన్యం కమీషన్ వ్యాపారస్తులు రైతులు ఆలోచించి పెంచాలని రోషపతి కోరారు అర్హులైన గ్రామీణ హమాలీలకి డబల్ బెడ్ రూమ్ సౌకర్యం కల్పించాలని అలాగే గ్రామీణ హమాలీలకి వృద్ధాప్యం పింఛన్ నెలకు 5000 ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో హమాలీలమేస్త్రి కొండలు, మల్లయ్య బ్రహ్మం రవి పురుషోత్తం మేస్త్రీలతో పాటు కార్మికుల పాల్గొన్నారు ఇట్లు టి ఎన్ టి యు సి హుజూర్ నగర్ మండలం

సమగ్రకుటుంబ సర్వేను పరిశీలించిన తాసీల్దార్ సురగి సైదులు .

నేరేడుచర్లనవంబర్ 9 (నిజం చెపుతాం న్యూస్):

సమగ్ర ఇంటింటా కుటుంబ సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా ఎన్యుమరేటర్లు వివరాల సేకరణలో జాగత్రలు తీసుకోవాలని తాసీల్దార్ సురగి సైదులు అన్నారు. శనివారం మండంలోని జగన్నాధ్ తండాలో చేపట్టిన ఇంటింటా సర్వేను పరిశీలించిన సందర్భంగా మాట్లాడారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు సమగ్ర కుటుంబ సర్వే ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఇప్పటికే సేర్వే సిబ్బందికి స్టేషనరీ పంపిణీ చేశామని ఉదయం 8 గంటల నుంచే గ్రామాల్లో సిబ్బంది సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. కేవలం ప్రభుత్వం అందించిన ఫారాల్లో మాత్రమే వివరాలు నమోదు చేయాలని ఎలాంటి డూప్లికేట ఫారాలకు అనుమతి లేదన్నారు. ప్రతి రోజు 20 ఇళ్లు సర్వే చేయాలని, ఎన్యుమరేషణ్ బ్లాక్ లో 175 కంటే ఎక్కవ గృహాలు ఉంటే బై నంబర్లు ఇవాలని సూచించారు. సిబ్బందికి ఎలాంటి మినహాయింపు లేదని అందరూ విధులకు హాజరుకావాలన్నారు. ఆయన వెంట సీనియర్ అసిస్టెంట్ అబ్బాస్, సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లు ఉన్నారు నేరేడుచర్ల మున్సిపాలిటీలో కూడా మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి ప్రత్యేక సమావేశం ఏర్పచిఅధికారులతో సమగ్ర ఇంటింటి సర్వే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులుఅధికారులు మున్సిపల్ సిబ్బంది సర్వే సిబ్బందితదితరులు పాల్గొన్నారు

స్కాట్లాండ్ పర్యాటక ప్రాంతాలను సందర్శించిన పర్యాటక శాఖ మంత్రి కృష్ణారావు,పర్యాటక కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

సూర్యాపేట ప్రతినిధి నవంబర్ 9 నిజం చెపుతాం న్యూస్

వివిధ దేశాల్లోని పర్యాటక ప్రాంతాలను తెలంగాణ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి తదితరులు సందర్శిస్తున్నారు. పర్యాటక రంగాన్ని ఎలా అభివృద్ధి చేయాలనే ఆలోచనలో భాగంగా వివిధ దేశాల్లో ఉన్న పర్యాటక ప్రాంతాలు ఎలా ఉన్నాయో గత కొన్ని రోజులుగా పరిశీలిస్తున్నారు. పర్యాటక ప్రదేశాల సందర్శనలో భాగంగా ఇటీవల లండన్ లో పర్యటించిన అనంతరం ప్రస్తుతం స్కాట్లాండ్ పర్యాటక ప్రాంతాలను శనివారం తెలంగాణ ప్రభుత్వ అధికారిక పర్యటనలో భాగంగా స్కాట్లాండ్ లోని ఎడింబర్గ్ కాసిల్ ను పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి లు సందర్శించారుఅనంతరం ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి స్కాట్లాండ్ లో స్కాచ్ డిస్టిరీస్ ను తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఎమ్మెల్యేలు (గద్వాల్) బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, (కల్వకుర్తి) కసిరెడ్డి నారాయణ రెడ్డి, (అచంపెట్) వంశీకృష్ణ , (నాగర్ కర్నూల్) రాజేష్ రెడ్డి , (జడ్చర్ల) అనిరుధ్ రెడ్డి , (జుక్కల్) లక్ష్మీకాంతరావు తదితరులు సందర్శించి పరిశీలించారు.

సూర్యాపేట్ వార్డు నెంబర్ 39 లో జరుగుచున్న కుటుంబ సర్వే ను తనిఖీ చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్ రాంబాబు

సూర్యాపేట్ ప్రతినిధి నవంబర్ 9 నిజం చెబుతాం న్యూస్

ఈసందర్భంగా అయన మాట్లాడుతూ కుటుంబ సర్వే కు వొచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించి వారు అడిగే ప్రశ్నలకు సరియైన సమాధానము ఇవ్వాలి అన్నారు...ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ,మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాస్,ఎస్.సి కార్పొరేషన్ ఇ. డీ .శ్రీనివాసు నాయక్ , గోపారపు రాజు తదితరులు పాల్గొన్నారు

సమాజంలో దోపిడి, దౌర్జన్యాలను అరికట్టేందుకే విప్లవ పోరాటాలు...

గోకినేపల్లి వెంకటేశ్వర రావు సీపీఐ(ఎం.ఎల్)మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు.

సూర్యాపేట్ ప్రతినిధి నవంబర్ 9 నిజం చెపుతాం న్యూస్

సమాజంలో దోపిడి దౌర్జన్యాలను అరికట్టేందుకే విప్లవ పోరాటాలు అని, దీని ద్వారా సోషలిస్టు వ్యవస్థను ఏర్పరచుకోవడమే అమరవీరులకు మనం అర్పించే నిజమైన నివాళి అని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ గోకినేపల్లి వెంకటేశ్వర రావు అన్నారు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ నుండి శంకర్ విలాస్,పాత బస్టాండ్ మీదుగా గాంధీ పార్క్ వరకు ఎర్ర జెండాలతో ర్యాలీ నిర్వహించి గాంధీ పార్కులో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యాపేట డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ కొత్తపల్లి రేణుక అధ్యక్షతన అమరవీరుల సంస్మరణ సభను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ గోకినేపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సమ సమాజ స్థాపన కోసం ఎందరో అమరవీరులు తమ అమూల్యమైన ప్రాణాలను త్యాగం చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్)మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు కారింగుల వెంకన్న,పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పేర్ల నాగయ్య,అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కన్వీనర్ గొడ్డలి నరసయ్య,కోదాడ హుజూర్నగర్ డివిజన్ కార్యదర్శి వాస పల్లయ్య, జిల్లా నాయకులు వేర్పుల లక్ష్మయ్య,పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు మారసాని చంద్రకళ, టియుసీఐ జిల్లా అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, పార్టీ డివిజన్ నాయకులు సయ్యద్,పిడమర్తి లింగయ్య, సురం రేణుక,జయమ్మ, సంతోషి మాత, అంబటి భిక్షం, చిత్తాలూరి లింగయ్య, విజయ్, వీరబాబు, వెంకట్ యాదవ్,శేషగిరి, సాయబ్ హుస్సేన్, రవి,లక్ష్మి, పావని, మరియమ్మ , మలాంబి, సత్తెమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఘటన పోరాటాలే అజేయం...

వి. కోటేశ్వరరావు ఏ ఐ కె ఏం ఎస్ రాష్ట్ర అధ్యక్షులు .

ప్రతిఘటన పోరాట సేనాని, భారత విప్లవోద్యమ అగ్ర నాయకుడు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి నాలుగు దశాబ్దాల క్రితం చనిపోయిన ఆయన చూపిన పోరాట మార్గం అనుసరనీయం, ఆచరణీయమని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) రాష్ట్ర అధ్యక్షులు వి. కోటేశ్వరరావు అన్నారు.

సూర్యాపేట్ ప్రతినిధి నవంబర్ 9 నిజం చెపుతాం న్యూస్

విప్లవోద్యమంలో అమరత్వం చెందిన అమరవీరులను స్మరిస్తూ నవంబర్ 1 నుండి 9 వరకు స్మరించుకుంటున్న సందర్భంగా ఈరోజు సూర్యాపేటలో చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రం నందు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 40 వర్ధంతి సభను సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో గంట నాగయ్య అధ్యక్షతన నిర్వహించారు. సభకు ముందు సి పి రెడ్డి చిత్రపటానికి సిపిఐ (ఎమ్ .ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం. డేవిడ్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు వి. కోటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే పోరాటపటము ను అలవర్చుకొని ఇంజనీరింగ్ కాలేజీలో బహిష్కరణకు గురై పీడిత, తాడిత ప్రజల కోసం అంకితమయ్యి విప్లవ కమ్యూనిస్టు రాజ్యం కోసం అహర్నిశలు కృషి చేశారని అన్నారు. తన జీవితకాలంలో 30 సంవత్సరాలు విప్లవోద్యమానికి, 17 సంవత్సరాలు రహస్య జీవితాన్ని గడిపారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం. డేవిడ్ కుమార్, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు పోటు లక్ష్మయ్య ఐఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, ఏ ఐ కె ఏం ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శంకర్, పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్, ఏఐకేఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి అలుగుబెల్లి వెంకటరెడ్డి, కాకి మోహన్ రెడ్డి, అరుణోదయ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచనపల్లి సైదులు, పి ఓ డబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల నరసమ్మ, కోట మధుసూదన్ రెడ్డి, సామా నర్సిరెడ్డి, మేకల మేకల కనకారావు, గండు నగేష్, పోరెండ్ల దశరథ, పి డి ఎస్ యు రాష్ట్ర కమిటీ సభ్యులు కంచనపల్లి శ్రీను, పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు పుల్లూరు సింహాద్రి, పిడిఎస్ యు డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్, వీరబోయన రమేష్, అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు గా నమోదు చేసుకోవాలి.

..అడిషనల్ కలెక్టర్ పి.రాంబాబు.

ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని వార్డు ప్రజలు సద్వినియోగ పర్చుకోవాలి

44వ వార్డు కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్...

సూర్యాపేట్ ప్రతినిధి నవంబర్ 9 నిజం చెపుతాం న్యూస్

ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు సూర్యాపేట పట్టణం 44వ వార్డు లో జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ రాంబాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుచూ ఈ కార్యక్రమం ద్వారా ఓటర్లు చిరునామా మార్పు, జాబితా లో ఇంటి పేరు, ఇతర సవరణ లు మరియు 1 జనవరి 2025 వరకు 18 సంవత్సరాలు నిండిన యువత కొత్త ఓటరు గా నమోదు చేసుకోవచ్చుని తెలిపారు, ఈ సందర్భంగా స్థానిక వార్డు కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్ మాట్లాడుచూ , నవంబర్ 9 మరియు 10 తారీకు లలో స్థానిక సిద్ధార్థ స్కూల్ యందు బి ఎల్ ఓ లు అందుబాటులో ఉంటారని,ఎలక్షన్ కమిషన్ ఏర్పాటు చేసిన ఇట్టి అవకాశాన్ని వార్డు ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు.. ఇంకా ఇట్టి కార్యక్రమం లో ఆర్డీవో వేణుమాధవ్, ఎం ఆర్ ఓ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ ఐ శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ కపిల్, బి ఎల్ ఓ లు పద్మ, శ్యామల మరియు వార్డు ప్రతినిధులు ఇస్రర్ భాయ్, నరేంద్రుని శ్రీధర్, మన్సూర్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

వీధి కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టాలి

– మణుగూరు తహశీల్దార్ వి. రాఘవ రెడ్డి కి వినతి పత్రం అందజేసిన సామాజిక సేవకులు కర్నె బాబురావు భద్రాచలం నవంబర్ 9 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:మణుగూరులో గ్రామ సింహాల గుంపులుప్రజల్నిహడలేత్తిస్తున్నాయని వీధి కుక్కల నియంత్రణకు చర్యలుచేపట్టాలనికోరుతూశనివారం నాడు మణుగూరు తహశీల్దార్ వి.రాఘవరెడ్డి కి వినతి పత్రం అందజేసినట్లు సామాజిక సేవకులు కర్నె బాబురావు విలేకరులకు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం సమితి సింగారం పంచాయతీ పరిధిలోని సీతానగరంలో గత రెండు రోజుల క్రితం వీధి కుక్క ఒక చిన్నారి తో పాటు నలుగురు పెద్దలను కూడా తీవ్రంగా గాయపరిచిందని. మండలంలో వీధి కుక్కల వల్ల ఏదో ఒకచోట ఏదో ఒక సంఘటన చోటు చేసుకుంటోందన్నారు. దీంతోపాటు రాత్రి వేళల్లో కుక్కల అరుపులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గురువారం నాడు సింగరేణి కార్మికుడ్ని కూడా తీవ్రంగా గాయపరిచాయన్నారు. సింగరేణి కార్మికులు నైట్ షిఫ్ట్ డ్యూటీ కి వెళ్లాలన్నాసెకండ్‌షిఫ్ట్‌డ్యూటీముగించుకునితిరిగిఇంటికిరావాలన్నాభయపడుతున్నారని.వ మున్సిపాలిటీ పరిధిలోను మరియు గ్రామపంచాయతీల పరిధిలో కుక్కలను నియంత్రణకు తగు చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నానన్నారు. అదేవిధంగా ప్రభుత్వ వైద్యశాలలో యాంటీ రాబిస్ వ్యాక్సిన్ అందుబాటులో ఉంచే విధంగా తగు చర్యలు చేపట్టాల్సిందిగా వి. రాఘవ రెడ్డి ని విజ్ఞప్తి చేసినట్లు ఆయన తెలిపారు. వీరితోపాటు మణుగూరు మున్సిపల్ కమిషనర్‌కి కూడా వినతిపత్రం అందజేయనున్నట్లు కర్నె బాబురావు తెలిపారు.

కులం పేరుతో దూషిస్తున్న హరి కుమారీని వెంటనే శిక్షించాలి

- నరాల సత్యనారాయణ డిమాండ్

భద్రాచలం నవంబర్ 9 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:మన నేషనల్ ప్రెసిడెంట్ కంచర్ల మంజూష ని కులం పేరుతో దూషిస్తూ,అనేక రకాలుగా సఖి మహిళా మండలి ముఖ్య సభ్యురాలి ని వేధిస్తున్న హరి కుమారి అనే మహిళపై ఎఫ్ఐఆర్ మోదుచేసిఅరెస్టుచేయవలసిందిగా కోరడం జరిగిందిహరి కుమారి కంచర్ల మంజుల ని కులం పేరుతో దూషించడం,అపార్ట్మెంట్లో ఉంటూ సబ్బు నీళ్లు చల్లడం, కరెంటు పాస్ చేయడం,అత్యాయత్నం వంటి ప్రయత్నాలు చేస్తున్న సందర్భంగా శనివారం సఖి జాతీయ మహిళా మండలి తరపున సీరియస్ యాక్షన్ తీసుకోవడం జరిగిందిహరి కుమారి పై అనేక సెక్షన్ల క్రింద కేసులు నమోదుచేయడంజరిగింది.అంతకుముందు ఎఫ్ఐఆర్ చేయడం కూడా జరిగింది. ఏసీపి సిఐ ఇప్పటికే ఎఫ్ఐర్ చేసిన హరి కుమారి లో మార్పు రాకపోవడంతో, హరి కుమారి దుర్మార్గాన్ని పోలీస్ డిపార్ట్మెంట్ కూడా సీరియస్ గానే తీసుకున్నది శనివారం మల్కాజ్గిరి సెంటర్ పాయింట్ లో ధర్నా చేయడం జరిగింది. అక్కడనుండి హరికుమార్ నివసిస్తున్న ఇంటి వద్ద కూడా ధర్నా నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమంలో నేషనల్ జనరల్ సెక్రటరీ మైల సురేఖ,స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కొత్తపల్లి శారద, స్టేట్ జనరల్ సెక్రటరీ సింగరాజు శ్యామల, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ వల్లూరి శ్రీలత, డిస్ట్రిక్ వైస్ ప్రెసిడెంట్ గద్దెల లక్ష్మి, నేషనల్ కమిటీ మెంబర్ నిట్ట పద్మావతి, స్టేట్ జాయింట్ సెక్రటరీ పోచబోయిన రేఖ, సంధ్య, సరిత, స్టేట్ జాయింట్ సెక్రెటరీ లావణ్య, సత్యవతి, ఈశ్వరమ్మ, విజయలక్ష్మి, స్వప్న, శాంత కుమారి, సావిత్రి తదితర మహిళా సోదరీమణులు పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్లతో జాగ్రత్త ఎస్ ఐ రాజ్ కుమార్ ఏడూళ్ల బయ్యారం పోలీస్ స్టేషన్

పినపాక నవంబర్ 09(నిజం చెపుతాం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్డు పినపాక మండలం ఏడూళ్ళ బయ్యారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐ రాజ్ కుమార్ ఆదేశాల మేరకు సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా శనివారం నాడు హెడ్ కానిస్టేబుల్ మల్సూర్ గోపాలరావుపేట గ్రామంలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. సమగ్ర కుటుంబ సర్వే జరుగుతున్న నేపథ్యంలో సైబర్ నేరగాళ్లు చరవాణిలో గాని, ప్రత్యక్షంగా గాని మీ బ్యాంక్ వివరాలు, ఆధార్ వివరాలు, ఓటీపీలు చెప్పమని అడిగి మీ బ్యాంక్ ఖాతా నుండి డబ్బులు డ్రా చేసుకునే అవకాశం ఉందన్నారు. సమగ్ర కుటుంబ సర్వే కు వచ్చే అధికారులు ఎటువంటి బ్యాంక్ వివరాలు, ఓటీపీలు చెప్పమని అడగరని తెలియజేశారు. అనుమానస్పదంగా ఎవరైనా వచ్చి వివరాలు అడిగితే పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వగలరని ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

కుటుంబ సర్వేను తనిఖీ చేసిన కలెక్టర్

భద్రాచలం నవంబర్ 9 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:స్పష్టమైన సమాచారాన్ని సేకరించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్. వి. పాటిల్ కోరారు. టేకులపల్లి మండలంలోని సులానగర్ గ్రామంలో సమగ్ర ఇంటింటి సర్వేను శనివారం ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ సర్వేలో విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ అధికారులకు పలు సూచనలు చేశారు. సర్వే చేస్తున్న ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు పక్కాగా నమోదు చేసుకోవాలని, అలాగే సర్వే అయిన ప్రతి ఇంటి గోడ పైన ఖచ్చితంగా స్టిక్కర్ అంటించాలని సూచించారు. పత్రంలో ఉన్న ప్రశ్నలను సరిగ్గా నింపుతున్నారా లేదా అని ఫామ్ ను తీసుకొని కలెక్టర్ పరిశీలించారు. ప్రతి ఇంటిలోని సభ్యులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ ఓపికతో ప్రతి కుటుంబం నుండి స్పష్టత కలిగిన సమాధానాలను సేకరించాలని, సర్వే జరుగుతున్న సమయంలో కుటుంబ యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని అర్థం అయ్యే విధంగా తెలియజేయాలని సూచించారు. నింపిన షెడ్యూల్ ఫారం జాగ్రత్తగా భద్రపరచాలని, ఈ డేటా ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని తెలిపారు. ఫోన్ ద్వారా సమగ్ర సర్వేను నిర్వహించరాదని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నాగ భవాని, ఎంపీడీఓ రవీందర్ రావు, ఎంఈఓ గణేష్ గాంధీ, ఏపీఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన ట్రాఫిక్ పోలీసులు...

గండిపేట్, నవంబర్ 9(నిజం చెపుతాం): హెల్మెట్ లేకుండా నడుపుతున్న ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తో పాటు రాంగ్ సైడ్ డ్రైవింగ్ దారుల కు గులాబీ పువ్వు ట్రాఫిక్ పోలీసులు అందజేశారు. గోషామహల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శనివారం ట్రాఫిక్ పోలీసులు వివిధ ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్ లను నిర్వహించారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనం నడుపుతున్న వారందరికీ హెల్మెట్లను పెట్టుకోవాలని సూచించారు. అంతేకాకుండా రాంగ్ సైడ్ వచ్చిన వాహనదారులకు కూడా అవగాహన కల్పించారు. ట్రాఫిక్ స్పెషల్ డ్రైవ్ లో గోషామహల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బాలాజీ తోపాటు ఎస్సైలు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, స్పెషల్ డ్రైవ్ లో పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం

శేర్లింగంపల్లి కొండాపూర్ డివిజన్ న్యూ హఫీజ్ పేట్ శనివారం నవంబర్ 9(నిజం చెపుతాం న్యూస్) తెలంగాణ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఏఐపిసి మెంబర్ ఆఫ్ తెలంగాణ మహమ్మద్ బషీరుద్దీన్ మరియు వారి టీం సభ్యుల ఆధ్వర్యంలో క్యాన్సర్ హాస్పిటల్ జూబ్లీహిల్స్ లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు,దాదాపుగా 500 మందికి అన్నదానం చేశారు ఈ సందర్భంగా మహమ్మద్ బషీరుద్దీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంతన్న ఆయురారోగ్యాలతో ఉండాలని మరెన్నో ఇలాంటి పుట్టినరోజులు జరుపుకోవాలని దేవునితో ప్రార్థిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో మహమ్మద్ గౌస్ ఉద్దీన్ ఏఐపీసీ మెంబర్ ఆఫ్ తెలంగాణ, మహమ్మద్ ఫహీమ్ ఉద్దీన్, జానీ, షేక్ వాజిద్ , మహమ్మద్ ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు

కుటుంబ సమగ్ర సర్వేను పరిశీలించిన అధికారులు

-గ్రామాలలో ప్రజలంతా సహకరించాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి సూచన..

మాడ్గుల నవంబర్ 09 (నిజం చెపుతాం): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన కార్యక్రమంలో భాగంగా గత మూడు రోజుల నుంచి కుటుంబ గుర్తింపు కార్యక్రమం తదుపరి శనివారం నుంచి ఇంటింటిలో కుల గణన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న బృందం పనితీరుపై ఎప్పటికప్పుడు మండల స్థాయి అధికారులు పరిశీలన చేస్తున్నారు.మాడ్గుల మండలంలోని సుద్దపల్లి, తదితర గ్రామాలలో మండల ప్రత్యేక అధికారి నర్సిరెడ్డి, ఎంపీడీఓ పద్మావతి,ఎంపీఓ వేజన్న లు పరిశీలించారు. కొలకలపల్లి గ్రామంలో జరుగుతున్న కుల గణన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు సహకారం అందించాలని ప్రతిపక్షాల వారు చేస్తున్న అపోహలను నమ్మొద్దని అన్ని గ్రామాలలోని ప్రజలకు మాడ్గుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి తదితరులు కోరారు.సుద్ధ పల్లి లో కుల గణన నిర్వహిస్తున్న ఉపాధ్యాయ బృందానికి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేవరకొండ శ్రీనివాసులు,మాజీ సర్పంచ్ గ్యార నరసింహ, మల్లేష్ యాదవ్,గజ్జ సత్యం గౌడ్ తదితరులు తోడ్పాటు సహకారం అందిస్తున్నారు.

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని ఆకస్మికంగా పరిశీలించిన కలెక్టర్

హుజూర్ నగర్ నవంబర్ 9 నిజం చెపుతాం ప్రభుత్వ సూచనల ప్రకారం సమాచారాన్ని సేకరించాలిస్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమాన్ని అర్హులు వినియోగించుకోవాలి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జిల్లా కలెక్టర్ తేజస్ హుజూర్నగర్ పట్టణంలోని మున్సిపల్ పరిధిలో గల 18 వ వార్డుల జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటిని సర్వేలో తమ వివరాలను నమోదు చేసుకోవాలని ప్రజలకు సూచించారు సర్వే చేసే ప్రభుత్వం సూచించిన నమూనా ప్రకారం ఖచ్చితమైన సమాచారం సేకరించాలని విధులలో ఎలాంటి వలసత్వ వహించకుండా సర్వే నిర్వహించాలన్నారు ప్రభుత్వ సూచనల ప్రకారం ప్రత్యేక ప్రణాళికను రూపొందించి సర్వే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు 18వ వార్డులోని జిల్లా కొండలరావు ఉదయలక్ష్మి ఇంట్లో జరుగుతున్న సర్వేని పరిశీలించి కలెక్టర్ స్వయంగా ఫారంలో వారి వివరాలను నమోదు చేసి చూపించారు అన్య లెటర్స్ కి పలు సూచనలు తెలిపారు ప్రతిరోజు సర్వే పూర్తి చేసిన అనంతరం రికార్డులను అత్యంత జాగ్రత్తగా భద్రత భద్రపరచడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అనంతరం పోలింగ్ కేంద్రాల వద్ద రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు జిల్లాలో స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని మార్పులు చేర్పులు తదిత అంశాల కోసం అన్ని పోలింగ్ కేంద్రాలలో బూతుల వద్ద అధికారులు సిద్ధంగా ఉంటారని కలెక్టర్ తెలిపారు తేదీ 9 10 తేదీలలో బిఎల్వోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉంటారని ఫామ్ సిక్స్ సెవెన్ పూర్తి చేసి అందజేయాల్సిందిగా కలెక్టర్ సూచించారుఈ కార్యక్రమంలో ఆర్డీవో, మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్,ఎన్యుమనెటర్స్, సూపర్వైజర్స్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి చేరినప్పుడే అభివృద్ధి

- గ్రామాల్లో సర్వేను ప్రతి ఒక్కరు సహకరించాలి
- ఎమ్మెల్యే మందుల సామేలు

తుంగతుర్తి ప్రతినిధి నవంబర్ 9 నిజం చెపుతాంప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు అందించాలనే లక్ష్యంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని చేపట్టిందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. శనివారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి సమీపంలోని ఇళ్ల వద్దకు సిబ్బందితో కలిసి వెళ్లి సర్వే స్టిక్కర్లను అతికించి స్థానిక ప్రజలకు పలు ప్రశ్నలు వేసి కుటుంబ వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వ అధికారులు వచ్చి చేస్తున్న సర్వేన ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. సర్వే తోనే నిజమైన లబ్ధిదారుడు ఎంపిక కావడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దయానంద్ ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, ఉపాధ్యక్షుడు చింతకుంట్ల వెంకన్న, గ్రామ కార్యదర్శి దుండి రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్ట గడుపుల అనుక్, ప్రవీణ్ రెడ్డి, పెద్దబోయిన అజయ్, కలకోట్ల మల్లేష్, దాయం ఝాన్సీ రాజిరెడ్డి, చింతకుంట్ల బాబు,దాసరి శ్రీను, కొండ రాజు, తడకమల్ల రమేష్,కొమ్ము జోహార్, అంగన్వాడి టీచర్లు, ఎనిమిరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్

భద్రాచలం నవంబర్ 9 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:పాల్వంచ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వనమా నగర్, హమాలి కాలనీలలో పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా అక్కడ ఉన్న ప్రతి ఇంటిని సోదా చేసి ప్రతి ఒక్కరి వివరాలను అడిగి నమోదు చేశారు. మొత్తం 250 ఇండ్లను సోదా చేయగా సరైన పత్రాలు లేని 54 ద్విచక్ర వాహనాలు, 02 ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. అనుమానిత వ్యక్తుల ఇళ్లల్లో పోలీస్ జాగిలం చేత సోదాలు జరిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాల్వంచ సీఐ వినయ్ కుమార్ మాట్లాడుతూ ఏరియాలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం ఎప్పటికప్పుడు పోలీసులకు అందించి బాధ్యతగా వ్యవహరించాలని గ్రామస్తులకు సూచించారు. తమ తమ ఏరియాల్లో ప్రతి చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని నేరాల నియంత్రణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలియజేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ టౌన్ ఎస్సైలు సుమన్, జీవన్ కుమార్, పాల్వంచ రూరల్ ఎస్సై సురేష్, ములకలపల్లి ఎస్సై రాజశేఖర్, స్పెషల్ పార్టీ సిబ్బంది, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ నిరుపేద వ్యక్తులకు మద్దతు ఇస్తుంది

జూబ్లీహిల్స్ నవంబర్ 09 (నిజం చెపుతాం న్యూస్) జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్ హబీబ్ ఫాతిమా నగర్ నివాసి ఖాజా మహబూబ్‌కు కార్పొరేటర్ సీఎన్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి ?60 వేల చెక్కును అందించారు ఆపదలో ఉన్న వ్యక్తులను ముఖ్యంగా వైద్య ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న వారిని ఆదుకోవడమే సీఎంఆర్ఎఫ్ లక్ష్యం అని కార్పొరేటర్ సీఎన్ రెడ్డి ఉద్ఘాటించారు ప్రైవేట్ ఆసుపత్రుల చికిత్సలకు సంబంధించిన బిల్లులతో లబ్ధిదారులు రహ్మత్ నగర్ డివిజన్ కు చెందిన పేదవారు తమ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు.

కుటుంబ సర్వేకు ప్రజల సహకారం కోరిన సీ ఎన్ రెడ్డి

జూబ్లీహిల్స్ నవంబర్ 09 (నిజం చెపుతాం న్యూస్) జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్ నవంబర్ 6 నుంచి 9వ తేదీ వరకు నిర్వహించనున్న సమగ్ర కుటుంబ సర్వే స్టిక్కింగ్ కార్యక్రమానికి రహమత్ నగర్ డివిజన్ లోని అన్ని బస్తి కాలనీ ప్రజలు తమ ఇంటింటికి వచ్చే ఎన్యుమరేటర్లకు సహకరించాలని రహమత్ నగర్ కార్పొరేటర్ సీఎన్‌రెడ్డి కోరారు నవంబర్ 10 నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఈ కార్యక్రమం సుమారు 90 ప్రశ్నల ద్వారా వివరణాత్మక సమాచారాన్ని సేకరించడం లక్ష్యంగా పెట్టుకుంది ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం విజయవంతం అయ్యేలా ఎన్యూమరేటర్లకు పూర్తి సమాచారం అందజేసి సహకరించాలని అన్ని బస్తి కాలనీ ప్రజలకు సూచించారు.

దేవర కరుణాకర్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్...

గండిపేట్, నవంబర్ 9 (నిజం చెపుతాం): భారతీయ జనతా యువమోర్చా గుడిమల్కాపూర్ డివిజన్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు దేవర కరుణాకర్ 60వ జయంతి సందర్భంగా విద్యార్థులకు, 25 సంవత్సరంలోపు ఉన్న యువకులు దేవర కరుణాకర్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ పేరున క్రికెట్ టోర్నమెంట్ గుడిమల్కాపూర్ లోని శ్రీ రాజలింగయ్య కబడి స్టేడియంలో ప్రారంభమయ్యాయి. దాదాపు 50 టీములు పోటీలలో ఉన్నాయి. ఆసక్తికరమైన బహుమతులు సర్టిఫికెట్లు ఇవ్వడం జరుగుతుందని బిజెపి యువ నాయకులు దేవర వంశీ తెలిపారు. ఈ కార్యక్రమం ప్రారంభ ఉత్సవంలో దేవర కుటుంబ సభ్యులు, నామ యాదగిరి, కిషోర్ యాదవ్ తో పాటు భారతీయ జనతా పార్టీ గుడిమల్కాపూర డివిజన్ నాయకులు పాల్గొనడం జరిగింది.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

లోకేశ్వరం, అక్టోబర్ 09 (నిజం చెపుతాం) లోకేశ్వరం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం విద్యార్థులకు ఎస్సై అశోక్ సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగంపై కలిగే అనర్థాల గురించి వివరించారు. కళాశాలకు వచ్చే పోయే సమయాలలో విద్యార్థులను పోకిరిలు వేధిస్తే తమకు ఏ సమయం లోనైనా ఫోన్ చేయవచ్చని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ గౌతమ్ మరియు పోలీసులు పాల్గొన్నారు.

ముస్తాబాద్ లో ప్రారంభమైన సమగ్ర కుటుంబ ఇంటింటి ఇంటింటి సర్వే

ముస్తాబాద్, నవంబర్ 9, (నిజం చెపుతాం) తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక,ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే సమగ్ర కుల గణన ఇంటింటి కుటుంబ సర్వే పై ఎన్యుమరెటర్స్ శనివారం ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో ప్రారంభమైన సమగ్ర ఇంటింటి (సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల) సర్వే ప్రక్రియను గ్రామంలో ఇంటింటికీ వెళ్లి వివరాలు రాసుకుంటున్న అధికారులు ఈ సందర్భంగా ధర్మేందర్ మాట్లాడుతూ, కుల గణన పై అధికారులకు సమగ్రంగా అందించిన మీ సమాచారం గోప్యత గురించి స్థానికులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సూపర్వైజర్ ఎల్లారెడ్డి, కార్యదర్శి ఎం.డి ఆఫర్, ఎన్యుమరెటర్స్ కె. మాధవి, లావణ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ఆర్ఐ సెల్ జిల్లా అధ్యక్షులు తోట ధర్మేందర్, పెద్దిగారి శ్రీనివాస్, కె.చంద్రమౌళి, నరసయ్య ఇ. శ్రీనివాస్, పాల్గొన్నారు.

శ్రీ సరస్వతీ శుభోదయం ఇంగ్లీష్ మీడియం స్కూల్లో రెడ్ కలర్ డే కార్యక్రమం

తంగళ్లపల్లి, నవంబర్ 9, (నిజం చెపుతాం) శ్రీ సరస్వతీ శు భోదయం ఇంగ్లీష్ మీడియం స్కూల్ తంగళ్ళపల్లిలో రెడ్ కలర్ డే కార్యక్రమం నిర్వహించడం జరిగింది అందులో భాగంగా రెడ్ కలర్ యొక్క ప్రాధాన్యత దాని యొక్క గుర్తుల గురించి చెప్పడం జరిగింది. రెడ్ కలరు ట్రాఫిక్ సిగ్నల్స్ లో గాని ఉపయోగించడం జరుగుతుందని రెడ్ కలర్ను డేంజరస్ సింబల్స్ కు ఉపయోగించడం జరుగుతుందని అన్నారు. రెడ్ కలర్ ఫ్రూట్స్ అయినటు వంటి చెర్రీస్ ఆపిల్ స్ట్రాబెర్రీ వాటి యొక్క ప్రాముఖ్యత గురించి చెప్పడం జరిగింది. రెడ్ కలర్ దుస్తులు ధరించి విద్యార్థిని విద్యార్థులందరూ ఆకర్షణ చేయడం రెడ్ కలర్ పైన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ప్రమాదానికి సింబల్గా కూడా రెడ్ కలర్ను ఉపయోగించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ ఏం శ్రీనివాస్ యాదవ్, పాఠశాల ప్రిన్సిపాల్ మాధవి, లతా రెడ్డి, ప్రీ ప్రైమరీ ఇన్చార్జి పద్మశ్రీ కీర్తన, సరిత, శ్యామల, అఖిలా, వాణి, పిఈటి ప్రణయ్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థుని విద్యార్థులు పాల్గొన్నారు.

కులగణన సర్వే విషయములో అపోహలు పడాల్సిన అవసరం లేదు

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏళ్ళ బాల్ రెడ్డి:

ముస్తాబాద్, నవంబర్ 9, (నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో ఇంటింటా జరిగే సమగ్ర సర్వే కార్యక్రమంలో అధికారులతో పాటు ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ళ బాల్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగుతున్నటు వంటి కులగణన సర్వే ఏదైతే ఉందో అలాగే కుటుంబ సమగ్ర సర్వే ఏదైతే ఉందో దాంట్లో అందరూ పాల్గొనండని, ఏమీ అపోహలు ఉండాల్సిన అవసరం లేదు ఇందులో చెప్తే మా భూమి పోతోదో మా ఇల్లు పోతదో అని ఏమీ అపోహ చెందవలసిన అవసరం లేదని, ఇది కేవలం మన సామాజిక స్థితి తెలుసుకోవడం కోసం జరుగుతున్నటు వంటి సర్వే దానికి ప్రజలు అందరూ స్వచ్ఛందంగా పాల్గొని మీ వివరాలు ఎన్యుమరేటర్ కి అందజేయ వలసిందిగా కోరుచున్నామని అన్నారు. అయితే ముఖ్యంగా కొంత మంది తెలియనివారు ఈ సర్వే చేయడం వల్ల అది గుంజుకుంటారు ఇది గుంజుకుంటారని చెప్తా ఉంటారు కావున అవి ఏమి గుంజుకోరు గతంలో ఏదైతే సర్వే చేసినమో సేమ్ అటువంటి సర్వే అని, ఇది చాలా గొప్ప సర్వే ఇది పేదవాళ్ల బ్రతుకులు మార్చడం కోసం కావున ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పాల్గొనవలసిందిగా కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మిడిదొడ్డి భాను కుమార్, బద్దిపడిగే కళ్యాణ్ రెడ్డి, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొనన్నారు.

అప్పుల బాధతో దంపతుల ఆత్మహత్య

సిరిసిల్ల, నవంబర్ 9(నిజం చెపుతాం) అప్పుల బాధతో దంపతులు ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో చోటు చేసు కుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సిరిసిల్ల పట్టణం 37వ వార్డు వెంకంపేట మైసమ్మ గల్లిలోని నేత కుటుంబానికి చెందిన బైరి అమర్(45), ఆయన భార్య స్రవంతి(40) అప్పుల బాధతో శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. మృతులకు ఇద్దరు ఆడపిల్లలు, ఒక కుమారుడు ఉన్నారు. అమ్మానాన్నల మృతదేహాల వద్ద వారు రోదిస్తున్నతీరు అందరినీ కంటతడి పెట్టిచ్చింది. దీనిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

సమగ్ర కుటుంబ సర్వే బహిష్కరించుటకు సిద్ధమైన వెంకట్రావు పల్లె గ్రామ ప్రజలు

ఇల్లంతకుంట నవంబర్ 9(నిజం చెపుతాం) ఇల్లంతకుంట మండల గొల్లపల్లి గ్రామం మాజీ సర్పంచ్ అసగొని యాదగిరి గౌడ్,మంద లింగం గొల్లపల్లి మాట్లాడుతూఉమ్మడిగొల్లపల్లిగ్రామపంచాయతీ లో భాగంగా 2018 సంవత్సరంలో నూతన గ్రామ పంచాయతీగా వెంకట్రావు పల్లె ఏర్పాటు చేసుకోవడం జరిగింది. మా గ్రామ పంచాయతీ మా గ్రామ ప్రజలకు గాని తెలవకుండా నూతన గెజిట్ అని చెప్పి గ్రామపంచాయతీలో అతికేసి చెప్పడం జరిగినది.గతంలో గొల్లపల్లి కి ఎంపిడిఓ ఇన్చార్జిగా ఉండి స్పెషల్ పాలన లో ఎమ్మార్వో రెండు గ్రామపంచాయతీలకు గొల్లపల్లి వెంకట్రావుపల్లె కు ఇన్చార్జిగా ఉండి ఇప్పుడు కొత్తగా గెజిట్ వచ్చిందని చెప్పడం జరిగిందన్నారు.యధావిధిగా 2018లో గ్రామపంచాయతీ ఏర్పడిన సరిహద్దుల విధముగా ఉండాలని పాత గెజిట్ ప్రకారమే ఓటర్ లిస్టు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. 2018 సంవత్సరం ప్రకారం నూతన ఓటర్ జాబితా రెవెన్యూ సరిహద్దులు నిర్ణయించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ మండలతహసీల్దార్,ఎంపిడిఓ అధికారులతో పాటు శాసన సభ్యుల దృష్టికి తీసుకెళ్లటం జరిగింది అన్నారు. గత ప్రభుత్వ లో చేసిన తప్పు ప్రస్తుత ప్రభుత్వం చెయ్యద్దు అని ప్రజా పాలనలో భాగగా మా గ్రామానికి న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నాం. మా గ్రామానికి న్యాయం జరిగేంత వరకు మేము పోరాడుతం అని సమగ్ర కుటుంబ సర్వే ను గ్రామ ప్రజలు అన్ని కులస్తుల వారు సంతకాలు చేసి బహిష్కరిస్తూ గ్రామ పంచాయితీ కార్యదర్శి చంద్రశేఖర్ గారికి వినతి పత్రం అందజేయటం జరిగింది. పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తా అన్నాను. లేని యెడల భవిష్యత్తు కార్యాచరణ రూపోదించుకొని గ్రామంలో ధర్నాలు,రాస్తారోకో, ఆమరణ నిరహార దీక్షలకు సిద్ధం అవుతమ్మన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువత తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ బూత్ లో ఓటర్ జాబితా తప్పక ప్రదర్శించాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 09 (నిజం చెపుతాం)ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం-2025 లో భాగంగా శని, ఆదివారాల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక క్యాంపైన్ డేస్ లో ప్రతి పోలింగ్ బూత్ లోను ఓటర్ల జాబితా తప్పకుండా ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.శనివారం జిల్లాకేంద్రంలోని మర్రికుంటలోని 179, బండారు నగర్ లోని 153, 155, 156, ఇందిరా నగరలోని 1177 పోలింగ్ బూత్ లను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని పోలింగ్ బూత్ లలో ఓటర్ జాబితాలను తప్పక ప్రదర్శించాలని బీఎల్ఓలను ఆదేశించారు. ఓటర్ జాబితాలో డబల్ ఓట్లు ఉంటే వాటిని ఫారం - 7 ద్వారా తొలగించాలని, మార్పులు ఏమైనా ఉంటే ఫారం - 8 ద్వారా చేయాలని సూచించారు. 1-1-2025 నాటికి 18 ఏళ్ళు నిండిన యువత ఎవరైనా కొత్తగా ఓటర్ గా నమోదు చేసుకోవలనుకుంటే ఫారం 6 ద్వారా దరఖాస్తు చేసుకోవచని, ఇందుకోసం బీఎల్ఓ లు ఇపుడు అందుబాటులో ఉంటారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎవరైనా ఓటర్లు మరణించిన పక్షంలో వారిని జాబితా నుంచి తొలగించాలని సూచించారు. బీఎల్ఓ అప్లికేషన్ ద్వారా సవరణలు చేయాలన్నారు. ఆర్డివో సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ రమేష్ రెడ్డి, మునిసిపల్ కమిషనర్ పూర్ణ చందర్,బీఎల్ఓ లు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

సర్వేలో తప్పులు లేకుండా చూడాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 09 (నిజం చెపుతాంరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో కుటుంబ వివరాల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా ఎన్యూమరేటర్లు వివరాలు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం వనపర్తి మున్సిపాలిటీ లోని ఇందిరా కాలనీ, రామ్ నగర్ కాలనీలలో సర్వే జరుగుతున్న తీరును కలెక్టర్ పరిశీలించారు.స్వయంగా సర్వే జరుగుతున్న ప్రాంతానికి వెళ్లి ఎన్యూమరేటర్లు వివరాలు సేకరిస్తున్న ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా మున్సిపాలిటీ లోని మొత్తం 170 ఈబీలలో సర్వే మొదలు పెట్టాలని సూచించారు. 14 మంది సూపర్ వైజర్లు ఎన్యుమరేటర్లకు పర్యవేక్షణ చేయాలన్నారు. కుటుంబ వివరాల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా ఎన్యూమరేటర్లు వివరాలు నమోదు చేయాలన్నారు. ప్రజలు కూడా సర్వే సిబ్బందికి కావాల్సిన సమాచారాన్ని అందించడంలో సహకరించాలన్నారు.మునిసిపల్ కమిషనర్ పూర్ణ చంద్ర, ఆర్డివో సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ రమేష్ రెడ్డి, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

టీగ్రస్ లో ప్రచార హోరు...

- బ్రహ్మరథం పట్టిన నేర్ ప్రాంత ప్రజలు

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 09 (నిజం చెపుతాం)మాణిక్ రావు ఠాక్రే గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్న నేతలు.మహారాష్ట్ర రాష్ట్రంలోని టీగ్రస్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎలక్షన్ ప్రచారం జోరుగా కొనసాగుతుంది.శనివారం స్థానిక ఎంపీ సంజయ్ దేశ ముఖ్,పవన్ జైస్వాలతో పాటు నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి నియోజకవర్గంలోని నేర్ లో పెద్ద ఎత్తున ఎన్నికల ప్రచారం చేపట్టారు.ఈ ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి భారీ స్పందన లభిస్తోందని మాణిక్ రావు ఠాక్రే విజయాన్ని ఎవరు ఆపలేరనీ వారు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారానికి టీగ్రస్ నియోజకవర్గ ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పడుతున్నారని,అలయన్స్ పార్టీ అభ్యర్థి అయిన మాణిక్రావు ఠాక్రే అఖండ మెజారిటీతో గెలవడం ఖాయమని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమం లో స్థానిక అలయన్స్ పార్టీల పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

సన్నం, దొడ్డు రకాల వరి పంటలకు 500 బోనస్ ఇవ్వాలి

- చందూరి హన్మాండ్లు బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి

కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం నవంబర్ 9 (నిజం చెపుతాం న్యూస్) కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ ల సమయంలో వరికీ 500 బోనస్ ఇస్తాం అని చేపి ఇపుడు సన్నలకు మాత్రమే బోనస్ ఇవ్వడం రైతు లను మోసం చేయడమే అదేవిధంగా మైక్రో మీటర్లతో వరి గింజలను 6%ఎఎ% పొడవు కంటే తక్కువ ఉండకుండదు మరియు వెడల్పు 2%ఎఎ% ఎక్కువ కాకుండా ఉండాలి ఇంకా తేమ శాతం 17 ఎక్కువ ఉండకూడదు నిబంధనలు పెట్టడం చాలా బాధాకరం అదేవిధంగా సన్నలలో కూడా కేవలం 33 రకాల వడ్లు మాత్రమే తీసుకోవడం రైతు లను ఇబ్బంది పెట్టడమే ఇప్పటికైనా ప్రభుత్వం ఎలక్షన్ సమయంలో ఇచ్చిన హామీ మేరకు సన్నం మరియు దొడ్డు రకాల వడ్లకు 500 బోనస్ ఇవ్వాలి ఇప్పటికే చాలామంది రైతులు వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం ఆలస్యం చేయడం వలన దళారులకు అమ్మి నష్టపోవడం జరిగింది మిగిలిన రైతులకైనా కనీసం ప్రభుత్వం సకాలంలో కొనుగోలు చేసి మద్దతు ధరతో పాటే బోనస్ వేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాను

సర్వేకు ప్రజలు సహకరించాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 09 (నిజం చెపుతాం)శనివారం సమగ్ర కుటుంబ సర్వే కీలక దశ నేటి నుంచి మొదలు కానున్న నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.సమగ్ర కుటుంబ సర్వేను కలెక్టర్లు మానిటర్ చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. తప్పులు లేకుండా సర్వేను ముందుకు తీసుకెళ్లాలని భట్టి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా సర్వే చేయడానికి వచ్చే సిబ్బందికి అవసరమైన వివరాలతో ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఎలాంటి అనుమానాలు పెట్టుకోవద్దని, సిబ్బందికి వివరాలు చెప్పాలన్నారు. ఇప్పటికే హౌస్ లిస్టింగ్ పూర్తి అయిందని, ఇక సర్వేలో ఎలాంటి పొరపాట్లు, తప్పులు లేకుండా వివరాలు సేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు.ఎన్యూమరేటర్లకు ఎలాంటి అనుమానాలు ఉన్నా సూపర్వైసర్లతో సమన్వయము చేసుకోవాలన్నారు. జిల్లాలో మొత్తం 1392 ఎన్యుమరేటర్ బ్లాక్ లలో, ఎన్యుమరేటర్లు కుటుంబ వివరాలను పక్కాగా నమోదు చేయాలన్నారు.సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, ప్లానింగ్ శాఖ అధికారులు భూపాల్ రెడ్డి, ఖగవాన్, మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్, తహసీల్దార్లు రమేష్ రెడ్డి, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

వలిమాకు హాజరైన రావుల

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 09 (నిజం చెపుతాం) సీనియర్ మైనారిటీ సెల్ రాష్ట్ర నాయకులు సయ్యద్ అతావుల్లా తమ్ముడు కీ,శే, సయ్యద్ ఖలీల్ కుమారుడు సయ్యద్ షాహిద్ అఫ్రీద్ వివాహము నారాయణపేట జిల్లా మక్తల్ లో మొన్న రాత్రి ఘనంగా జరిగింది,రాత్రి వనపర్తి లో వలీమా దావత్ సందర్భంగా ఉదయం ముందుగా మాజీ పార్లమెంట్ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే,బి.ఆర్.యస్. పార్టీ రాష్ట్ర నాయకులు రావుల చంద్రశేఖర్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి పెళ్లి కుమారుడిని పూల మాలతో సన్మానం చేసి పెళ్లి శుభాకాంక్షలు తెలిపారు,వారితో పాటు వనపర్తి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ ,మున్సిపల్ కౌన్సిలర్ ఉంగ్లం అలేఖ్య తిరుమల్ గారు, నీల స్వామి గారు, ఎర్ర శ్రీనివాసులు, టిడిపి గౌస్, నందిమల్ల రమేష్ ,మహమ్మద్ వహీద్, కొత్తకోట బాలయ్య నాయుడు, రవీందర్, కుటుంబ సభ్యులు సయ్యద్ అతావుల్లా, సయ్యద్ జమీల్ ,సయ్యద్ ముదసర్ తదితరులు ఉన్నారు.

కోటి లింగేశ్వర దేవస్థానంలో అట్ట హాసంగా శివ లింగాల ప్రతిష్ట

కొత్త కోట మండల రిపోర్టర్ 09 (నిజం చెపు తాము దిన పత్రిక) కొత్త కోట మండలం కానాయ పల్లీ కోటి లింగేశ్వర దేవస్థానం లొ నూతనంగా నిర్మించిన ధ్యానమందిరం లొ శనివారం రోజు కోటి లింగాల ప్రతిష్ట కార్యక్రమాలు వైభవంగ నిర్వహించారు శ్రవణా నక్షత్రం సందర్భంగా మొదట భక్తుల చే రుద్ర హోమం చేయించి అనంతరం పదకొండు వేల శివ లింగాలు కలిగిన శివ కోటి యంత్రాలకు రుద్ర పఠనం తో అభి షేకం చేయించి స్వహస్తలతో ప్రతిష్ట చేయించారు అనంతరం భక్తులకు ఆలయ కమిటీ అన్నప్రసాద వితరణ చేశారు

మేలు జాతి పశు సంపద పెంచాలి

- నాణ్యమైన పాలను అందరు వాడాలి
- మండల పశు వైద్యులు డా ముస్తాక్ ఆలీ

సంగా రెడ్డి నారాయణ ఖేడ్ ప్రతినిధి తుక్కా రెడ్డి నవంబర్ 09 (నిజం చెపుతాం)రైతులు మేలుజాతి పశు సంపద పెంపు కోసం కృషి చేయాలని తద్వారా వారి కుటుంబానికే కాకుండా సమాజానికి మేలైన పాలను అందించె బాధ్యత మనపై ఉందని కంగ్టి మండల పశు వైద్యఅధికారి డా ముస్తాక్ అలి అన్నారు.శనివారం నాడు జిల్లా పశు ఘణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశు సంవర్ధక శాఖ సహకారంతో బోర్గి గోపాల మిత్ర పరిధిలోని జీరిగి తండాలో ఉచిత పశువైద్య శిభిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అయన రైతులతో మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా నేడు మన పాడి పశువులు తగ్గడం తో మనము రోజు వాడుతున్న పాకిట్ పాలు నాణ్యవంతం కావని అవి కల్తీ పాలు వాటి వల్ల ఆరోగ్యానికి హాని అని అన్నారు.పాడి రైతులు పశు పెంపకంలో తగిన మేలుకవలు పాటించి మేలు జాతి పాడి పశుసంపద పెంచాలని దీని ద్వారా మేలైన పాడి రావడమే కాకుండా సమాజానికి మంచి పాలను అందించిన వారు అవుతారని అన్నారు.రైతుకు పంటతో పాటు పాడి కూడా సహాయ పడుతుంది.కాబట్టి రైతులు తమ పశువుల ఏదను సకాలంలో గుర్తించి స్థానిక గోపాల మిత్ర ధ్వారా కృత్రిమ గర్భాధరణ టీకాలు వేయంచుకోవాలని మరియు ఇప్పుడు ఉన్న దూడలకు సకాలంలో అంతర బావ్య పరాన్న జీవుల నివారణకు మందుల వాడి వాటి పోషణ పై తగు జాగ్రతలు తీయిసుకుంటే నేటికి అవి మంచి పాడి పశువులు అవుతాయయి కాబట్టి రైతులు స్థానిక గోపాల మిత్ర సేవలు వినియోగించు కోవాలని అన్నారు. ఈ సందర్భంగా తండాలో 28 పశువులకు సాధారణ చికిత్సలు 8 పశువులకు గర్భస్త పరీక్షలు.3 పశువులకు కృత్రిమ గార్భాదారణ టీకాలు 32 దూడలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో డా ముస్తాక్. గోపాల మిత్ర సూపర్ వైజర్ ఏ. తుక్కా రెడ్డి. వీ ఏ సూర్యకాంత్. గోపాల మిత్రలు షేక్ మోహినొద్దీన్. జాదవ్ మోహన్. రాజేందర్. అలీమ్. సుమంత్. పాడి రైతులు పాల్గొన్నారు

భూపాలపల్లిలో మహిళ దారుణ హత్య

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) నవంబర్ 9: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో దారుణ హత్య కలకలం రేపింది. భూపాలపల్లి మండలం గుర్రంపేట గ్రామంలో సకినాల సరస్వతి(48)అనే మహిళ దారుణ హత్యకు గురైంది. హత్యకు గురైనా సరస్వతి సోదరుడు మధు ఇచ్చిన ఫిర్యాదు మేరకు, పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు పూర్తి స్థాయిలో విచారణ చేసి తెలుపుతామన్నారు.

గణపురం పోలీస్ స్టేషన్ కు 15 సీసీ కెమెరాల భాహుకరణ

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) నవంబర్ 9: భూపాలపల్లి జిల్లా గణపురం మండల పోలీస్ స్టేషన్ కు కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ ఆలయ ధర్మకర్త గణపురం వాస్తవ్యులు వ్యాపార రీత్యా హైదరాబాద్ లో ఉంటున్న అట్లూరి పావన రాజ్యలక్ష్మి, వెంకటలక్ష్మినరసింహారావు దంపతులు రూ.40 వేల తో సీసీ కెమెరాలను స్థానిక ఎస్ఐ రేఖ అశోక్ కు అందజేశారు. అదేవిధంగా కోట గుళ్ళు ఆలయం కోసం రూ.8 వేల తో మూడు సీసీ కెమెరాలను ఆలయ కమిటీకి అందజేశారు. గణపురం గ్రామానికి 18 సీసీ కెమెరాలను అందజేసిన పావన రాజ్యలక్ష్మి, వెంకటలక్ష్మి నరసింహారావు దంపతులకు గ్రామస్థుల ప్రక్షాళన కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

పాడి కౌశిక్ రెడ్డి పై జరిగిన పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

- భూక్య జంపన్న ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు.

ఏటూరునాగారం(ములుగు) నవంబర్9 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: దళిత బంధు లబ్ధిదారులకు రెండో విడత ఆర్థిక సహాయం చెల్లించాలని కోరడమే కౌశిక్ రెడ్డి చేసినా తప్పా?ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు ప్రజాప్రతినిధి అని కూడా చూడకుండా ఇంత కర్కశంగా వ్యవహరిస్తారా? ఇది ప్రజా పాలన కాదు, రేవంత్ మార్కు రాక్షస పాలన, కాంగ్రెస్ మార్కు నిరంకుశ పాలన, ఇందిరమ్మ ఎమర్జెన్సీ నాటి నిర్బంధ పాలన. అస్వస్థతకు గురై ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మా ఎమ్మెల్యే ఆరోగ్యం, భద్రత.. పట్ల పూర్తి బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే. అరెస్ట్ చేసిన బిఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని బి ఆర్ ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు నూతన ఓటరు నమోదు చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

- ఆదివారం ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం స్పెషల్ క్యాంపెన్ డే.

ఏటూరునాగారం(ములుగు) నవంబర్9 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు నూతన ఓటరు నమోదు చేసుకోవాలనీ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం 2025 లో భాగంగా 01.01.2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు నూతన ఓటరు నమోదు చేసుకోవడానికి ఈ రోజు నిర్వహించడం జరుగుతుందనీ, రేపు కూడా ప్రత్యేక క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ ప్రత్యేక క్యాంపుల్లో నూతన ఓటరు నమోదుకు, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు సరి చేయుట మరియు మరణించిన వ్యక్తుల వివరాలు తొలగించడంతో పాటు ఈ ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి నివాసాన్ని మారిన ప్రతి ఓటరు జాబితాలో మార్పుకు దరఖాస్తు చేసుకోవడానికి రేపు కూడా 10వ తేదీ ఆదివారం ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం స్పెషల్ క్యాంపెన్ డే నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ తెలిపారు. కావున ఇట్టి అవకాశాన్ని ఓటర్లు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో బూతు స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని ఆయన పేర్కొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

వేలేరు నవంబర్9 (నిజం న్యూస్) హన్మకొండ జిల్లా వేలేరు మండల కేంద్రానికి చెందిన పెద్ద వెంకటయ్య అనారోగ్యంతో బాధపడుతు చికిత్స కొరకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న, తరుణం లో ఈ విషయం తెలుసుకున్న, రైతు కూడా డైరెక్టర్ బిళ్ల యాదగిరి. స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 26000 వేల రూపాయల చెక్కును వారి కుటుంబ సభ్యులకు వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అందజేయడం జరిగింది.వేలేరు మండల మాజీ సర్పంచ్ మల్లికార్జున్,బిల్లా యాదగిరి, పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఉప ముఖ్యమంత్రి

- కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ఏటూరునాగారం(ములుగు)నవంబర్9 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరోహౌస్ లిస్టింగ్ పూర్తిచేసుకుని నేటి నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో కలెక్టర్ల పర్యవేక్షణలో ఎన్యూమరేటర్లు పకడ్బందీగా నమోదులు చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారుశనివారం నుండి ప్రారంభమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సమగ్ర సర్వే ఇంటింటి కుటుంబ సర్వేపై సీఎస్ శాంతికుమారి, ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాలతో కలిసి జిల్లా కలెక్టర్లుతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ శనివారం నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఎలాంటి సందేహాలున్న ఎన్యూమరేటర్లు కలెక్టర్లు దృష్టికి తేవాలని పేర్కొన్నారు. సర్వేపై ప్రజలతో మమేకం అయితే సందేహాలు ఏమిటో తెలుస్తామని తక్షణమే నివృత్తి చేయడానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహలు పడకుండా ఎన్యూమరేటర్లు కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యూమరేటర్లు భాద్యతగా వ్యవహరించాలని సూచించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు సర్వేలో భాగస్వాములు అయ్యేల ఆహ్వానించాలని తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వే చాలా మంచి కార్యక్రమమని ప్రజల సమగ్ర సమాచారం సేకరణ వల్ల అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేయడానికి దోహదపడతాయని తెలిపారు. హౌస్ లిస్టింగ్ సర్వే దిగ్విజయంగా నిర్వహించారని, అదే ఉత్సాహంతో సర్వే ఆసాంతం పూర్తి అయ్యే వరకు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూఎన్యూమరేటర్లకు సర్వే పై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, హౌస్ లిస్ట్ పూర్తి చేశారని ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుకు తీసుకెళుతున్నారని కలెక్టర్లను, భాగస్వామ్యం అయిన ఎన్యూమరేటర్లు ను, ప్రణాళికా శాఖ అధికారులను డిప్యూటీ సీఎం అభినందించారు. ఇదే రీతిలో కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలని మంత్రి కోరారు. మనదేశంలో జరిగే అతిపెద్ద కార్యక్రమమని, సిబ్బంది నిబద్ధత, అంకితభావంతో సర్వే విజయవంతం చేయాలని అన్నారు. యావత్తు దేశం మన రాష్ట్రం చేపడుతున్న సర్వేను గమనిస్తుందని నిబద్ధతతో పూర్తి చేసి ఆదర్శంగా నిలవాలని వివరించారు. ఈ దేశంలో ప్రగతిశీల భావాలను, కార్యక్రమాలను వ్యాప్తి చేయడానికి ఈ సర్వే ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్లు, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి, ఇతర ఉన్న అధికారుల దృష్టికి తీసుకురావాలని, వచ్చిన సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. సర్వే సమాచారం గ్రామస్థాయిలోని చిట్ట చివరి ఇంటికి చేరే విధంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, గ్రామాలు, పట్టణాల ప్రధాన కూడళ్ళలో హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. కలెక్టర్లతో పాటు అన్ని స్థాయిలలోని అధికారులు సర్వే ప్రక్రియ ను పరిశీలిస్తూ సిబ్బందికి తగు, సలహాలు సూచనలు ఇవ్వాలని, ప్రధానంగా పట్టణాలపై దృష్టి పెట్టాలని కోరారు.కార్యక్రమంలో చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఇతరతర ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ సర్వే కొరకు జారీ చేసిన బుక్ లెట్ లో మొత్తం 56 అంశాలున్నాయని ఎలాంటి అనుమానాలు, సందేహాలకు తావు లేకుండా ప్రజల నుండి ఖచ్చితమైన సమాచారం సేకరణతో నమోదులు చేయాలని సూచించారు. సర్వే ప్రక్రియను సూపర్ వైజర్లు, మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వే ప్రక్రియను నిబద్ధతతో నిష్పక్షపాతంగా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని అన్నారు. ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించి సమగ్ర సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే కు ఒక రోజు ముందు గ్రామాలు, పట్టణంలో విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ప్రజల నుండి సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎలాంటి అపోహలు లేకుండా ప్రజలు ఖచ్చిత సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వేపై ప్రజలు ఎలాంటి దుష్ప్రచారాలు నమ్మొద్దని పేర్కొన్నారు. ఏలాంటి సందేహాలు ఉన్న ఎంపిడిఓ, తహశీల్దార్ల దృష్టికి తేవాలని తెలిపారు. సర్వే కు నియమించిన ఎన్యూమరేటర్లు ఉపాధ్యాయులు, అంగన్ వాడి, కార్యదర్శులు, డిఆర్డీఓ సిబ్బంది మాత్రమే ఇంటింటికి వస్తారని, ఇతరులు వస్తే సమాచారం ఇవ్వొద్దని ప్రజలకు సూచించారు. సర్వేపై ప్రజలకు తప్పుడు సమాచారం ఇస్తే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారుఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీఓ ఎన్. వెంకటేష్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్లు ఏ న్యూమరేటర్లతో నిరంతర పర్యవేక్షణ చేయాలి...

- మహోన్నత కార్యక్రమంలో భాగస్వాములు అవుతున్నారని జిల్లా కలెక్టర్లును, ఎన్యూమరేటర్లు ను అభినందించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క.

- సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే ప్రక్రియపై క్యాంపు కార్యాలయం నుండి సీఎస్ శాంతి కుమారి, ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానీయాలతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఉప ముఖ్యమంత్రి.

- కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలను ఆహ్వానించాలి.

- సర్వే ప్రక్రియను యావత్తు దేశం మొత్తం తెలంగాణను గమనిస్తున్నది.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 9,(నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ఐడిఓసి కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ .హౌస్ లిస్టింగ్ పూర్తిచేసుకుని నేటి నుంచి ఇంటింటిసర్వేప్రారంభమవుతున్న నేపథ్యంలో కలెక్టర్లు ఎన్యూమరేటర్లు పకడ్బందీగా నమోదులు చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు.శనివారం నుండి ప్రారంభమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి,రాజకీయ , కుల సమగ్ర సర్వే ఇంటింటి కుటుంబ సర్వేపై సీఎస్ శాంతికుమారి, ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాలతో కలిసి జిల్లా కలెక్టర్లుతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, శనివారం నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఎలాంటి సందేహాలున్నా ఎన్యూమరేటర్లు కలెక్టర్లు దృష్టికి తేవాలని పేర్కొన్నారు. సర్వేపై ప్రజలతో మమేకం అయితే సందేహాలు ఏమిటో తెలుస్తామని తక్షణమే నివృత్తి చేయడానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహలు పడకుండా ఎన్యూమరేటర్లు కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యూమరేటర్లు భాద్యతగా వ్యవహరించాలని సూచించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు సర్వేలో భాగస్వాములు అయ్యేల ఆహ్వానించాలని తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వే చాలా మంచి కార్యక్రమమని ప్రజల సమగ్ర సమాచారం సేకరణ వల్ల అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేయడానికిదోహదపడతాయని తెలిపారు. హౌస్ లిస్టింగ్ సర్వేదిగ్విజయంగానిర్వహించారని, అదే ఉత్సాహంతో సర్వే ఆసాంతం పూర్తి అయ్యే వరకు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుకు తీసుకెళుతున్నారని భాగస్వామ్యం అయిన కలెక్టర్లను, ఎన్యూమరేటర్లు ను, ప్రణాళికా శాఖ అధికారులను డిప్యూటీ సీఎం అభినందించారు. ఎన్యూమరేటర్లకు సర్వే పై. శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని, హౌస్ లిస్ట్ కూడా విజయవంతంగా పూర్తి చేశారని అభినందించారు. ఇదే రీతిలో కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. మనదేశంలో జరిగే అతిపెద్ద కార్యక్రమని, సిబ్బంది నిబద్ధత, అంకితభావంతో సర్వే విజయవంతం చేయాలని అన్నారు. యావత్తు దేశం మన రాష్ట్రం చేపడుతున్న సర్వేను గమనిస్తుందని నిబద్ధతతో పూర్తి చేసి ఆదర్శంగా నిలవాలని వివరించారు. ఈ దేశంలో ప్రగతిశీల భావాలను, కార్యక్రమాలను వ్యాప్తి చేయడానికి ఈ సర్వే ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్లు, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి, ఇతర ఉన్న అధికారుల దృష్టికి తీసుకురావాలని, వచ్చిన సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. సర్వే సమాచారం గ్రామస్థాయిలోని చిట్ట చివరి ఇంటికి చేరే విధంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, గ్రామాలు, పట్టణాల ప్రధాన కూడళ్ళలో హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. కలెక్టర్లతో పాటు అన్ని స్థాయిలలోని అధికారులు సర్వే ప్రక్రియ ను పరిశీలిస్తూ సిబ్బందికి తగు, సలహాలు సూచనలు ఇవ్వాలని, ప్రధానంగా పట్టణాలపై దృష్టి పెట్టాలని కోరారు.ఈ వీడియో కాన్ఫరెన్స్లో చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఇతరతర ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సిపిఓ, జడ్పీ సీఈవో డీఈఓ, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సర్వే కొరకు జారీ చేసిన బుక్ లెట్ లోనీ అంశాలు ఎలాంటి అనుమానాలు, సందేహాలకు తావు లేకుండా ప్రజల నుండి ఖచ్చితమైన సమాచారం సేకరణతో నమోదులు చేయాలని సూచించారు. సర్వే ప్రక్రియను సూపర్ వైజర్లు, మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వే ప్రక్రియను నిబద్ధతతో నిష్పక్షపాతంగా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని అన్నారు. ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించి సమగ్ర సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే కు ఒక రోజు ముందు గ్రామాలు, పట్టణంలో విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ప్రజల నుండి సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎలాంటి అపోహలు లేకుండా ప్రజలు ఖచ్చిత సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వేపై ప్రజలు ఎలాంటి దుష్ప్రచారాలు నమ్మొద్దని పేర్కొన్నారు. ఏలాంటి సందేహాలు ఉన్న ఎంపిడిఓ, తహశీల్దార్ల దృష్టికి తేవాలని తెలిపారు. సర్వే కు నియమించిన ఎన్యూమరేటర్లు ఉపాధ్యాయులు, అంగన్ వాడి, కార్యదర్శులు, డిఆర్డీఓ సిబ్బంది మాత్రమే ఇంటింటికి వస్తారని, ఇతరులు వస్తే సమాచారం ఇవ్వొద్దని ప్రజలకు సూచించారు. సర్వేపై ప్రజలకు తప్పుడు సమాచారం ఇస్తే చర్యలు తప్పవని కలెక్టర్ తెలిపారు,ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, సిపిఓ సుబ్బారావు, జడ్పీ సీఈవో పురుషోత్తం, డిఇఓ రాజేశ్వర్, కలెక్టరేట్ ఏవో పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా మా కాంగ్రెస్ ప్రభుత్వం...

- సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మహబూబాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే డా. భూక్యా మురళీ నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 9,(నిజం న్యూస్) రాష్ట్రంలో ఉన్న పేదలను అభివృద్ధి చేయడమే మా ప్రభుత్వం లక్ష్యం అని మహబూబాబాద్ ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్ అన్నారు. శనివారం మహబూబాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే డా. భూక్యా మురళీ నాయక్ లబ్ధిదారులకు అందచేసారు.మహబూబాబాద్ నియోజకవర్గ పరిధిలో గల వివిధ మండలాలకు చెందిన అనారోగ్యానికి గురైన వివిధ గ్రామాలకు చెందిన 190 మంది బాధితులకు మంజూరైన 48,85,000 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్ లబ్ధిదారులకుఅందచేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీ నాయక్ మాట్లాడుతు, ఆరోగ్య శ్రీ పథకం ద్వారానే కాకుండా ఆరోగ్య శ్రీ పథకం వర్తించని వ్యాధులకు, పేదలను ఆదుకోవడం కోసం సిఎం రేవంత్ రెడ్డి లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నారని ఎమ్మెల్యే మురళీ నాయక్ అన్నారు.ప్రజా సంక్షేమం కోసం.ప్రభుత్వం రూపొందించిన పథకాలను ప్రజలువినియోగించుకోవాలని ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ పిలుపునిచ్చారు.దేశంలో ఎక్కడలేని విధంగా మన రాష్ట్రములో ప్రజాకర్షక పథకాలను రూపకల్పన చేసిన సిఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బంగారు తెలంగాణ నిర్మాణమే ముందుకు సాగుతున్నారని ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ అన్నారు.సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు చేసిన సిఎం రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ గారికి లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, డిసిసి ఉపాధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, అన్ని మండలాల అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, వార్డు కౌన్సిలర్, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్లు, వార్డు మెంబర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

నాలా కబ్జాలో ఉన్న భాగాన్ని కూల్చి వేయటం సమంజసమే

రామగుండం నవంబర్ 9 (నిజం చెపుతాం) నాల కబ్జాలో ఉన్న సిరి ఫంక్షన్ హాల్ భాగాన్ని కూల్చివేయడం సమంజసమే నని,46 వ డివిజన్ కార్పొరేటర్ పాతపల్లి ఎల్లయ్య గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన ప్రెస్ మీట్ లో అన్నారు, పెద్దపల్లి జిల్లా, రామగుండం కార్పొరేషన్ పరిధిలో.. అక్రమ కట్టడ కూల్చివేతలు,రోడ్డు వెడల్పు లో భాగంగా కూల్చివేతలు, నాల కబ్జా కూల్చివేతల విషయంలో 46 వ డివిజన్ కార్పొరేటర్ పాతపల్లి,ఎల్లయ్య వివరణ ఇవ్వడం జరిగింది.

ప్రారంభమైన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే

రామగుండం నవంబర్ 9 (నిజం చెపుతా%శీ%) రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని,అన్ని డివిజన్ లలో శనివారం నుండి సామాజిక ,ఆర్థిక ,అన్ విద్య ,ఉపాధి, రాజకీయ,కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే%శ్రీ%) ప్రారంభమైంది. పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు),రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ ఎ సి) అరుణ శ్రీ ఐదవ డివిజన్ లో సర్వే జరుగుతున్న తీరును పరిశీలించారు.ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ...ఈ సర్వే ను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఎన్యూమరేటర్లు కోరిన వివరాలను తెల్పడంతో పాటు కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు,రేషన్ కార్డు, ధరణి పాస్ పుస్తకం, మొబైల్ నెంబర్లు అందుబాటులో ఉంచుకొని సహకరించాలని కోరారు.రామగుండం నగర పాలక సంస్థ లోని సుమారు 65వేల ఇళ్లను,446 ఎన్యూమరేషన్ బ్లాకులుగా విభజించి, సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సర్వే జరుగుతున్న తీరును పర్యవేక్షించడానికి 51 మంది సూపర్ వైజర్లను నియమించినట్లు తెలిపారు.ఈ సంధర్భంగా రామగుండం మండల తహశీల్దార్ కుమార స్వామి,రామగుండం నగర పాలక సంస్థ అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ రాజలింగు,టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ నవీన్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

కందికొండ లక్ష్మీనరసింహస్వామి,(వెంకటేశ్వర స్వామి) జాతర ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

కురవి,నిజంచెపుతాం, నవంబర్, 09: శనివారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కురవి మండలం,కందికొండ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి,(వెంకటేశ్వర స్వామి) జాతర ఏర్పాట్లను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కార్తీక మాసం సందర్భంగా కురవి మండలం కందికొండ గ్రామంలో జరుగు జాతరను ఎలాంటి ఇబ్బందులు లేకుండా భక్తులకు సౌకర్యవంతంగా జాతర నిర్వహించేందుకు,పంచాయతీరాజ్,వైద్య ఆరోగ్యశాఖ,రెవెన్యూ,తదితర అన్ని విభాగాల సిబ్బంది పనిచేయాలని సూచించారు,రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలని పార్కింగ్ స్థలం వేరుగా ఏర్పాటు చేయాలని,భక్తుల రద్దీకి అనుగుణంగా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు,సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రభుత్వ సూచనల ప్రకారం సమాచారాన్ని సేకరించాలి..స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమాన్ని అర్హులు వినియోగించుకోవాలి...మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలన...కురవి మండలంలోని అయ్యగారి పల్లి గ్రామంలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే, స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయి లో మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పరిశీలించారు.ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో తమ వివరాలను నమోదు చేసుకోవాలని ,ప్రజలకు సూచించారు.సర్వే చేసే ఎన్యుమినేటర్స్ ప్రభుత్వం సూచించిన నమూనా ప్రకారం ఖచ్చితమైన సమాచారం సేకరించాలని, లేనియెడల విధులలో ఎలాంటి అలసత్వం వహించిన అన్యుమనేటర్స్ తగిన శిక్షకు అర్హులు అవుతారని ఆయన అన్నారు. అదే కాక జిల్లావ్యాప్తంగా 4 మున్సిపల్ పరిధిలో 18 మండలాలు సర్వే కోసం (1884) మంది ఎన్యుమినేటర్స్, (186) మంది సూపర్వైజర్లు, (18) మండలాలకు జిల్లాస్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించి పారదర్శకంగా, వేగంగా, ప్రభుత్వ సూచనల ప్రకారం సర్వేను నిర్వహించుటకు పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామన్నారు.గత మూడు రోజులుగా హౌసింగ్ స్టిక్కరింగ్ పూర్తి చేశామని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా చర్యలు తీసుకొని రోజువారి నివేదికలు తెప్పించడం జరుగుతుందని అన్నారు. సర్వే చేసిన రికార్డులను అత్యంత జాగ్రత్తగా భద్రపరచడం జరుగుతుందన్నారు.రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు జిల్లాలో స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, మార్పులు చేర్పులు తదితర అంశాల కోసం అన్ని పోలింగ్ కేంద్రాలలో బూత్ అధికారులు సిద్ధంగా ఉంటారని ఆయన తెలిపారు.కలెక్టర్ వెంట కురవి ప్రత్యేక అధికారి బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి,తహసిల్దార్ సునీల్ రెడ్డి, ఎంపీడీవో వీరబాబు,తదితరులు ఉన్నారు.

ఆయిల్ ఫామ్ తోటల సందర్శన, రైతులకు సాంకేతిక సూచనలు

- జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమల శాఖ అధికారి జినుగు మరియన్న.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 9,(నిజం న్యూస్) మహబూబాబాద్ నియోజకవర్గ %శీ% లోని రైతుల తో కలిసి బ్రాహ్మణ కొత్తపల్లి, నెల్లికుదురు, తదితర గ్రామాల్లో సాగు లో వున్న మామిడి, ఆయిల్ పామ్ తోటలను సందర్శించి రైతు లకు పలు సాంకేతిక సూచనలు శనివారం చేసిన జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖ అధికారి జినుగు మరియన్న, మామిడి సాగు: ఇందులో మేలైన యాజమాన్య పద్ధతులు అయిన బిందు సేద్యం, మల్చింగ్, ఫెర్టిగేషన్, సస్య రక్షణ చర్యలు, సేంద్రియ వ్యవసాయం, మొదలైనవి పాటించాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగు: మొదటి మూడు సంవత్సరాల వరకు పూల గుత్తులుతొలగించాలని, నిత్యం మొక్కల పాదుల లో తేమవుండేవిధంగాచూసుకోవాలని, అంతర పంటల సాగు, ఫెర్టిగేషన్, మొదలైన మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలని తెలిపారు. ప్రభుత్వ రాయితీలు పొంది ఆయిల్ పామ్ సాగు చేయాలని, పంట మార్పిడి ద్వారా లాభదాయకమైన మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు చేయాలని కోరారు. ఈ పర్యటన లో రైతులు. వెంకట రెడ్డి, మధుకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, వీరభద్రయ్య , బిందు సేద్య అధికారులు బి.అశోక్, ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఏ ఒక్క కుటుంబం కూడా మిస్ కాకుండా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

- సమగ్ర కుటుంబ సర్వే కు ప్రజలు సహకరించాలి.

- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ఏటూరునాగారం(ములుగు)నవంబర్9 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఏ ఒక్క కుటుంబం కూడా మిస్ కాకుండా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని, సర్వే కై ఇండ్లకు వచ్చే ఎనుమరేటర్లకు ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు.నేటి నుండి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభమైన నేపథ్యంలో నేడు శనివారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ జిల్లా కేంద్రం లోనీ శ్రీనివాస కాలనీ వార్డు నెంబర్.1 లో, ఎస్సీ కాలనీ, ఎక్సైజ్ కార్యాలయం వెనుక వీధిలో పర్యటించి సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ను పర్యవేక్షించారు.మొదటి రోజు కాబట్టి వివరాల సేకరణలో ఏమైనా ఇబ్బందులు కలుగుతున్నాయా అని ఎనుమరేటర్లను అడిగి తెలుసుకుని ఇబ్బందులు ఉంటే సూపర్వైజర్లకు మరియు ప్రత్యేక అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వేలో భాగంగా ఈనెల 8వ తేదీ వరకు ఇంటింటికి స్టిక్కరింగ్ వేయడం పూర్తి చేశామని ఈరోజు నుండి ప్రభుత్వం నిర్దేశించిన ఫారం లో సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ మరియు కుల వివరాలను ప్రతి కుటుంబం నుంచి సేకరించి నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ఈరోజు మొదటి రోజు కాబట్టి ఎనుమరేటర్లు ఎలాంటి పొరపాట్లు చేయకుండా జాగ్రత్తగా వివరాలను పొందు పరచాలని అన్నారు. దాదాపు 57 కు పైగా అంశాల వివరాలను నమోదు చేయవలసి ఉన్నందున ఎనుమరేటర్ కు ఒక సహాయకులను నియమించుకుంటే బాగుంటదని సూచించారు. ప్రతి ఒక్క బ్లాకు కు ఒక ప్రత్యేక ఎనుమరేటర్ ఉండేలా జాగ్రత్తగా తీసుకోవాలని అన్నారు. అన్ని స్థాయిల స్పెషల్ ఆఫీసర్లు క్షేత్రస్థాయిలో తిరుగుతూ సర్వేలో ఏమైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ సర్వే వలన ప్రభుత్వ పథకాలను మరింత సమర్థవంతంగా రూపొందించడానికి అవకాశం మెరుగవుతుందని, కాబట్టి ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం తదితర వివరాలను తమ వద్ద ఉంచుకొని సర్వే కోసం వచ్చే ఎనుమరేటర్లకు అందించి వివరాలను నమోదు చేయించుకోవాలని ఈ

సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.కలెక్టర్ వెంట ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్, తదితరులు ఉన్నారు.

కుటుంబ సర్వే పేరుతో కొత్త తరహా దోపిడి.. తస్మాత్ జాగ్రత్త.

-సిఐ రవికుమార్

బయ్యారం:నవంబర్. 09.(నిజం చెపుతాం)కుటుంబ సర్వే పేరుతో కొత్త తరహా దోపిడీ చేసే అవకాశం సైబర్ నేరగాళ్ల కు ఉందని వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని గార్ల బయ్యారం సర్కిల్ ఇన్ స్పెక్టర్ రవికుమార్ అన్నారు.తెలంగాణ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.దీన్ని ఆసరాగా చేసుకొని,సైబర్ కేటుగాళ్లు సైబర్ దోపిడీలకు పాల్పడుతున్నారు.సర్వే పేరుతో ఇండ్లలోకి వస్తున్న అపరిచిత వ్యక్తులు బ్యాంకు అకౌంట్, బయోమెట్రిక్, ఫోన్ నెంబర్ ఓటీపీలు తీసుకొని సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు పోలీసు శాఖ దృష్టి కి వచ్చినట్లు తెలిపారు.గుర్తు తెలియని వ్యక్తులు మీ ఇంటికి వచ్చి సర్వే పేరుతో ఆదారాలు సేకరించే అవకాశం ఉందని అప్రమత్తంగా ఉండాలని సిఐ మండల ప్రజలను కోరారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,తెలంగాణ వ్యాప్తంగా సమగ్ర కుటుంబ సర్వే జరుగుతున్న సంగతి తెలిసిందే.సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమాచారాన్ని సేకరిస్తున్నారు.రిజర్వేషన్ల ఖరారు, ప్రజల ఆర్థిక స్థితిగతులు తెలుసుకునేందుకు ఈ సర్వే నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం నియమించిన ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి కుంటుంబంలోని సభ్యుల వివరాలు నమోదు చేస్తున్నారు.అయితే ఇదే అదనుగా కొందరు సైబర్ నేరగాళ్లు కొత్త తరహా మోసాలకు తెర తీశారు.ఫేక్ ఐడీలు క్రియేట్ చేసుకొని సమగ్ర కుటుంబ సర్వే పేరుతో మోసాలకు పాల్పడుతున్నట్లు వార్తలు వెలువడుతున్నాయి. కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు కోరుతున్నారు.

భూమి భుక్తి విముక్తి కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు విప్లవ జోహార్లు....

- అమరవీరుల ఆశయ సాధనకై ఉద్యమిద్దాం..

కురవి, నిజంచెపుతాం, నవంబర్, 09:మహబూబాబాద్ జిల్లా కొరవి మండలం బంచరాయితండ గ్రామపంచాయతీలో కామ్రేడ్ హచ్చన్న స్తూపం దగ్గర సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు తావు అధ్యక్షతన సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఎస్కే బాబన్న జెండా ఆవిష్కరించారు. అనంతరం కామ్రేడ్ లింగన్న స్తూపం దగ్గర వెంకన్న అధ్యక్షతన పిడిఎస్యు రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్ జెండా ఆవిష్కరించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.కె మదార్ హాజరై మాట్లాడుతూ.... గోదావరి లోయ పరివాహక ప్రాంతంలో భూమికోసం భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి , పొట్ల రాం నరసయ్య నీలం రామచంద్రయ్య మన జిల్లా ఉద్యమంలో కామ్రేడ్ దొరన్న కామ్రేడ్ మాధవ్ అన్న కామ్రేడ్ సురేష్ అన్న మురళి ఎల్లన్న పుల్లన్న గణేష, కామ్రేడ్ హచ్చన్న, లింగన్న, తదితరులు అమరులయ్యారు. వారి ఆశ సాధన కోసం మనము ముందుండి పోరాడాలని పిలుపునిచ్చారు. విప్లవద్యమంలో నవంబర్ మాసంలోనే అనేకమంది వీరులు అమరులయ్యారు. కనుక ప్రతి సంవత్సరము ఒకటి నుండి తొమ్మిది వరకు సంస్కరణ సభలను నిర్వహించుకుంటున్నాం వారి ఆశయం దున్నే వాడికే భూమి కావాలి పీడత రాజ్యం రావాలంటే నూతన ప్రజాస్వామిక విప్లవం ద్వారానే సాధ్యమవుతుందని వారు అన్నారు. వారి ఆశయం కోసం తుద కంట ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ రాష్ట్ర నాయకులు పాపన్న,భాస్కర్, కోబల్, సుక్కి,బొజ్జ,సుగుణి తదితరులు గ్రామ వాసులు పాల్గొన్నారు.

సమగ్ర సర్వేపై జనంల్లో బిన్నాభిప్రాయాలు

-ఒక్కొ ఇంటి డాటా తీసీకునేందుకు ఎన్యుమరేటర్ కు గంట సమయం.

బయ్యారం:నవంబర్. 09.(నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వే ధ్వారా కులాల ఘణన తెలుసుకొని వారికి ఆర్థిక ,సామాజిక ఇతర వివరాలు తెలుసుకోవాలని బావించినా క్షేత్ర స్థాయిలో ఎన్యూమరేటర్ లకు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తుంది.బయ్యారం మండలంలో 15,141 కుటుంబాలకు ఈ నెల 6 నుండి 8 వరకు కుటుంబ సర్వే చేసి ప్రతి ఇంటికి స్టిక్కర్ లు అతికించారు.మండల కేంద్రంలో శనివారం సర్వేకు 106 సిబ్బంది ,10 మంది సూపర్ వైజర్ ఎప్పటికప్పుడు సర్వేను పరిశీలించారు.76 విషయాలపై గణన చేయవల్సి ఉండగా కొంత మంది వారి కులాలు చెప్పడంలో తడబడుతున్నారు.వారి ఆదారు నెంబర్ లు ఇవ్వడానికి కూడా ససేమిరా అంటున్నారు.ఆర్థిక విషయాల్లో ,ఉద్యోగ విషయాలలో తప్పులు చెబుతున్నట్లు సమాచారం.బ్యాంకు వివరాలు ఇచ్చేందుకు ససేమిరా సహకరించడం లేదని తెలుస్తుంది.ఎన్యూమరేటర్ లు ఒకటి ,రెండు ఇండ్లు సర్వే చేసే సరికే వారు అలిసిపోయే పరిస్థితి కనబడుతుంది.ఏది ఏమైనా సర్వే పూర్తి అయ్యే సరికి వారికి నరకం చూడాల్సి వస్తుందని అని సర్వే సిబ్బంది చర్చించుకుంటున్నారు.

జాతీయ న్యాయ సేవ దినోత్సవ వేడుకలకు హై కోర్ట్ న్యాయ మూర్తి అనిశెట్టి లక్ష్మీనారాయణ

ఏటూరునాగారం(ములుగు) నవంబర్9 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:జాతీయ న్యాయ సేవల దినోత్సవ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొనుటకు శనివారం జిల్లాకు విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి అనిశెట్టి లక్ష్మీ నారాయణ ను గట్టమ్మ దేవాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పి శభరిష్.అనంతరం హై కోర్ట్ న్యాయమూర్తి గట్టమ్మ దేవాలయంను సందర్శించి, దర్శనం చేసుకున్నారు.ఈ కార్యక్రమములో ఆర్డీఓ ఎన్. వెంకటేష్, డిఎస్పి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

108లో ఉద్యోగ అవకాశాలు

నర్సంపేట టౌన్ రిపోర్టర్ నవంబర్ 9(నిజం చెపుతాం న్యూస్) ఈఎంఆర్ఐ 108 అంబులెన్స్ వాహనాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు ఉమ్మడి ఖమ్మం జిల్లా 108 ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 11వ తేదీన మహబూబాబాద్ జిల్లాలోని ఆర్టీఏ కార్యాలయ సమీపంలో గల 108 కార్యాలయంలో ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ పోస్టులకు బీఎస్సి లైఫ్ సైన్స్, బీఎస్సి నర్సింగ్, డిఎంఎల్టీ, జిఎన్ఎమ్, ఏఎన్ఎమ్ చేసి ఉన్న 30 ఏళ్ల లోపు వయస్సు వారు అర్హులని తెలిపారు. ఉద్యోగం సాధించిన అభ్యర్థులు రాష్ట్రంలో ఎక్కడైనా విధులు నిర్వహించడానికి సిద్ధంగా ఉండాలని కోరారు. ఆసక్తి గల అభ్యర్థులు వారి ఒరిజినల్ సర్టిఫికెట్లు, జిరాక్స్ సెట్ తో ఇంటర్వ్యూ లకు రావాలని ఆయన సూచించారు. మరింత సమాచారం కొరకు 9100799166 నంబర్ కు సంప్రదించాలని కోరారు.

హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుని ఆధ్వర్యంలో జనరల్ బాడీ మీటింగ్ ఏర్పాటు:

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 9, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ హమీద్, వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ అక్బర్, లీగల్ అడ్వైజర్ పాతూరి సర్కార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అనీఫ్, కార్యదర్శి దాసరి వెంకటేశం ఆధ్వర్యంలో జనరల్ బాడీ మీటింగ్, రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని హ్యూమన్ రైట్స్ ఆఫీసులో జరిగింది. ఈ కార్యక్రమంలో కొన్ని విషయాలపై అనగా సిరిసిల్ల జిల్లాలో ఉన్న ప్రతి స్కూలు పిల్లలకు చట్టాలపై అవగాహన కల్పించడం ప్రజలకు ఏమైనా అన్యాయం జరుగుతే ఆ సంస్థను సంప్రదిస్తే వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తామని చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు అంధరు హాజరై మీటింగ్ ను విజయవంతం చేసినందుకు సభ్యులకు అధ్యక్షులు ధన్యవాదాలు తెలియజేసారు.

ఎల్ఓసి మంజూరు చేపించిన ప్రభుత్వ విప్

వేములవాడ, నవంబర్ 9, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం రుద్రంగి మండలానికి చెందిన ఓ. మోహన్ అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స ఉందని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించ వలసిందిగా ఆదేశిస్తూ, ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు 2,50,000/- రూపాయలు మంజూరు చేపించారు. ఈ సందర్భంగా అత్యవసర ఆరోగ్య చికిత్స నిమిత్తం ఎల్ఓసి మంజూరు చేయించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏ.ఎం.సి.చైర్మన్ గోపిక -జితేందర్ రెడ్డి

- మండల అధ్యక్షులు శైలందర్ రెడ్డి

వెల్గటూర్ నవంబర్ 09(నిజం చెపుతాం)ఉమ్మడి వెల్గటూర్ మండలంలోని పాత గూడూరు, గుడిసెలపేట,పైడిపల్లి, పడకల్, అంబరిపేట, శాకాపూర్, రాంనూర్, సంకనపల్లి, కోటిలింగాల గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఎంసీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి స్థానిక నాయకులు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్లు గూడ రాంరెడ్డి, గోలి రత్నాకర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శైలందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ మెరుగు మురళీ గౌడ్,జగదీశ్వర్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి పాలక మండలి సభ్యులు మహేందర్ రెడ్డి, జూపాక ప్రవీణ్,పోలోజు శ్రీనివాస్,సప్ప లింగయ్య , కడారు సత్తయ్య, దూడ రవి,మాజీ ఎంపీటీసీలు అనుమాల మంజుల,రంగు తిరుపతి,మాజీ ఉప సర్పంచ్ గుండాటీ సందీప్ రెడ్డి,యూత్ అధ్యక్షులు పుదరి రమేష్, బందెల ఉదయ్ , వాడుకపురం రవి, సోమ్ శెట్టి రమేష్ , గాజుల విజయ్, గెల్లు శ్రీనివాస్ , మన్నే జితేందర్ ,శ్రావణ్ రెడ్డి, బుదగుంటి రాజయ్య, నరసయ్య , బిడారి భూమయ్య, సంతోష్ హరీష్, సుధాకర్, రాకేష్, పోచయ్య,రజిని, సంతోష్, హరీష్, నిమ్మ సుధాకర్, విష్ణు వాసు, దిలీప్, రత్నాకర్, రాపాక రాయ కోటయ్య, రమేష్, అశోక్, సతీష్, శ్రీను, కొమరయ్య, రాకేష్, అశోక్, శ్రీకాంత్, సురేష్, పవన్ లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు

నల్లవాగు ప్రాజెక్ట్ లో చేప పిల్లలను విడుదల చేసిన ఎమ్మెల్యే డా. సంజీవరెడ్డి

సంగా రెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి తుక్కా రెడ్డి నవంబర్ 09 (నిజం చెపుతాం) నారాయణ ఖేడ్ నియోజకవర్గం లోని జిల్లా మధ్య తరహా ప్రాజెక్ట్ అయిన సిర్గపూర్ మండల పరిధిలోని సుల్తానా బాద్ లో గల నల్లావాగు ప్రాజెక్ట్ లో శనివారం రోజున చేప పిల్లలను విడుదల చేసిన లిశాసనసభ్యులు డాక్టర్ పి.సంజీవరెడ్డి మరియు చైర్మెన్ తెలంగాణ రాష్ట్ర మత్స్య సహకార సంఘాల సమాఖ్య అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ముదిరాజ్ జీవితాల్లో వెలుగులు నింపాలని సీఎం రేవంత్ రెడ్డి ఉచిత చేప పిల్ల విడుదల కార్యక్రమానికి శ్రీకారం చుట్టారాన్నారు, ముదిరాజుల కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయామని అంతేకాకుండా కుల వృత్తులు వారు ఆర్థికంగా ఎదిగేందుకు మ ప్రభుతం కృషి చేస్తుంది అని అన్నారువంద శాతం రాయితీ పై చేప పిల్లలను విడుదల చేసేందుకు మ ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది అలాగే చేప పిల్లలను పెంచిన తరువాత వాటిని అమ్ముకోడానికి కూడా వాహన సౌకర్యం కూడా మా ప్రభుత్వం కల్పిస్తుంది అని ఎమ్మెల్యే అన్నారుమత్స్యకారులను ఆర్థికంగా మరియు అన్ని విధాలుగా అదుకోడని మా ప్రభుత్వం కట్టుబడి ఉంది అని ఎమ్మెల్యే గారు అన్నారుఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు గున్నల నర్సింలు చీఫ్ ప్రమోటర్ మత్స్యకర సంఘం, మరియు మత్స్య శాఖ అధికారులు మరియు రాం రెడ్డి,బాల్ రెడ్డి, జైరాజ్, కృష్ణా మూర్తి,శ్యామ్ ప్రసాద్ ముదిరాజ్,విఠల్,నరేందర్,మదు, రవి పాటిల్ మాజీ సర్పంచ్, జ్ఞానేశ్వర్,మోహన్ రెడ్డి, వేంకట్ రాం రెడ్డి,సాయిలు బండారి, దేవదాస్,పండరి,%అ%. బుం గొండ, నారాయణ,మారుతి ఉప సర్పంచ్,వీర చారి, మహేశ్వర్ పాటిల్,విఠల్ మాజీ ఉప సర్పంచ్,ఉప్పరీ విఠల్ తదితర మండల గ్రామ నాయకులు పాల్గొన్నారు

వరి ధాన్యం కొనుగోలు కేంద్రన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ పి.సంజీవ రెడ్డి

బిసంగా రెడ్డి నారాయణ ఖేడ్ ప్రతినిధి తుక్కా రెడ్డి నవంబర్ 09 (నిజం చెపుతాం)నారాయణ ఖేడ్ నియోజకవర్గం లోనిశంకరంపేట్ మండల పరిధిలోని జుక్కల్ గ్రామం లో ఈరోజు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక నాయకులు మరియు ఐ కే పి అధికారులతో కలసి ప్రారంభించిన లినారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డిఅనంతరం వారు మాట్లాడుతూ...రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బులు వారి ఖాతాల్లో పడతాయని ఎమ్మెల్యే గారు అన్నారు, ఈ సీజన్ నుండే సన్న వడ్లకు రూ. 500 బోనస్ ఇస్తామని, ఏ వన్ గ్రేడ్ క్వింటాలుకు రూ. 2320, సన్న వడ్లకు రూ. 2820 మద్దతు ధర గా ఉంటుందని పేర్కొన్నారు. రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వం ప్రధాన ధ్యేయమని అన్నారు.నాడు ప్రతిపక్షంలో కల్లాలకు కాంగ్రెస్ పేరుతో రైతుల కష్టాలను స్వయంగా చూసి, రైతులెవరు ఇబ్బందులు పడవద్దనే ఉద్దేశంతో ముందస్తుగానే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని పేర్కొన్నారు, గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల నుండి తాలు, తరుగు పేరిట 5 నుండి 6 కిలోల ధాన్యాన్ని రైతుల నుండి దోచుకునేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం, రైతుల బాధలు తెలిసిన ప్రభుత్వమని తెలిపారు, గతంలో మాదిరిగా తాలు పేరుతో ధాన్యంలో కోతలు పెట్టొద్దని హెచ్చరించారు, ధాన్యం కొనుగోళ్లు పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని, గన్ని బ్యాగులు అవసరం ఉంటే ముందస్తు సమాచారం ఇవ్వాలని అధికారులను కోరారు, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కావల్సిన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని సూచించారు. రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు పేర్కొన్నారుఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు సురేందర్ రెడ్డి మాజీ జడ్పీటీసీ,మధుసూధన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,నారా గౌడ్, సంగమేశ్వేర్ సెట్, రాజశేఖర్ రెడ్డి,పెరుమాళ్ గౌడ్,సంతు సెట్, గంగా రెడ్డి,కుంట్ల రాములు మాజీ సర్పంచ్,సంగయ్యా మాజీ ఉప సర్పంచ్,సాయి రెడ్డి,రాజు మాజీ ఎంపీపీ,చందర్ మాజీ సర్పంచ్,కుమార్,శశిధర్ రెడ్డి,శభాష్ గౌడ్,వీర గౌడ్,నరేష్ మాజీ సర్పంచ్, అనంత రావు మాజీ సర్పంచ్,పున్నయ్య,పోచయ్య ప్రతాప్ గౌడ్,చాకలి నారాయణ,మాణిక్యం,శ్రీశైలం మాజీ సర్పంచ్,శీను మాజీ సర్పంచ్,గోవింద్ రావు, మంద మల్లేశం, విఠల్ రావు,మల్గొండ శేకర్,కంట్ల శీను, పరశురాం,జింక సాయిలు, బాలయ్య,సమెల్,బోయినీ శంకర్,జింక ఆగమయ్య తదితర గ్రామ నాయకులు పాల్గొన్నారు

సమగ్ర కుటుంబ సర్వే ను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించిన కలెక్టర్

నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 09 (నిజం న్యూస్)నారాయణపేట మండలంలోని సింగారం గ్రామంలో కొనసాగుతున్న సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేను శనివారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పర్యవేక్షించారు. గ్రామంలోని ఓ ఇంటి దగ్గర జరుగుతున్న సర్వేను ఆమె దగ్గరుండి పరిశీలించారు. కలెక్టర్ సమక్షంలోనే ఎన్యుమ రెటర్ సర్వే ఫారంలో కుటుంబసభ్యుల వివరాలను నమోదు చేశాడు. సర్వే ఫారంలో ఏమైనా అనుమానాలు వస్తే నివృతి చేసుకుని పూర్తి వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఒక సర్వే ఫారం నింపే వరకు ఎంత సమయం పడుతుందని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఒక సర్వే ఫారం నింపి పూర్తి చేసేవరకు 20 నుంచి 30 నిముషాల సమయం పడుతుందని సర్వే సిబ్బంది కలెక్టర్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వినోద్, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

పాలకమండలి లేక పదేళ్లు...

- భద్రాచల రామాలయ పాలకమండలి ఏర్పాటు చేయాలి
- గిరిజనున్ని పాలకమండలి చైర్మన్ గా నియమించాలి.
- స్థానిక గిరిజన, గిరిజనేతర భక్తులకు పాలకమండలిలో చోటు కల్పించాలి.
- రామాలయ భూములు కాపాడాలంటే స్థానికులకే సాధ్యం.
- పాలకమండలి ఏర్పాటుతో ఆలయ అభివృద్ధి సాధ్యం.
- టి జె ఎస్ పార్టీ భద్రాచల కోఆర్డినేటర్ పూనెం ప్రదీప్ కుమార్.

భద్రాచలం నవంబర్ 9 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణంలో నెలకొన్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం నందు తక్షణమే పాలకమండలిని ఏర్పాటు చేయాలని తెలంగాణ జన సమితి పార్టీ భద్రాచలం నియోజకవర్గ కోఆర్డినేటర్ పూనెం ప్రదీప్ కుమార్ డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాలుగా పాలకమండలి లేకపోవడం వలన ఆలయ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరగకుండా పోయాయని ఆయన అన్నారు. రామాలయ పాలకమండలిలో భద్రాచలం ప్రాంత వాసులకు 50 శాతం గిరిజన, గిరిజనేతర రామ భక్తులకు స్థానం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధిగాంచిన భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి వారు నెలకొన్న కారణంగా ఆలయ పాలకమండలి చైర్మన్ గా గిరిజన వ్యక్తిని నియమించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ ఆలయ అభివృద్ధి కోసం ఇక్కడ వ్యక్తులైతే విశేషంగా కృషి చేస్తారని, ఈ ఆలయ పాలకమండలిలో గిరిజన, గిరిజనేతర ప్రజలకు సముచితమైన స్థానం కల్పించాలని ఆయన కోరారు. ఆంధ్రాలో కలిసిన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం భూములు తిరిగి తెలంగాణలో కలిపేందుకు పోరాటం చేయాలంటే స్థానికంగా ఉన్న గిరిజన, గిరిజనేతర ప్రజలతోనే సాధ్యపడుతుందని, ఆ విధంగా జరిగేందుకు స్థానిక రామభక్తులకు పాలకమండలిలో సముచిత స్థానం కల్పించడం వలన ఆలయ భూములకు తిరిగి తెలంగాణలో కలిపేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తప్పనిసరిగా ఈ సంవత్సరమే పాలక మండలిని ఏర్పాటు చేసి ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు, చేయూత అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రజలకు మంచినీరు అందించడంలో ఎమ్మెల్యే విఫలం...

- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్.
- బురదమయంగా కిన్నెరసాని మంచినీరు.
- పట్టించుకోని ప్రజా ప్రతినిధులు,అధికారులు.

భద్రాచలం నవంబర్ 9 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:కొత్తగూడెం మున్సిపల్ పరిధిలో ప్రజలకు స్వచ్ఛమైన మంచినీరు అందించడంలో స్థానిక శాసనసభ్యులు పూర్తిగా విఫలమయ్యారని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ విమర్శించారు. శనివారం పట్టణంలోని గుడివాడ రామ్ లక్ష్మణుల బస్తీ 29వ వార్డులో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ తిరిగి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ కొత్తగూడెం మున్సిపల్ పరిధిలో గత కొన్ని నెలలుగా కిన్నెరసాని మంచినీరు బురదమయంగా వస్తున్న పాలకులకు పట్టింపు లేదని అధికారులకు సమస్య పరిష్కరించాలనే ఆలోచన చేయకపోవడం చాలా దౌర్భాగ్యం అన్నారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని, మంచి నీటి పరిష్కరిస్తామని గొప్పలు చెప్పుకుంటూ కాలం వెళ్లదీస్తున్నారు కానీ ప్రజలు త్రాగటానికి వీలులేని విధంగా నెలల తరబడి బురద నీరు సరఫరా అవుతున్న కూడా సమస్యను పరిష్కరించాలనే చిత్తశుద్ధి లేకపోవడం చాలా దౌర్భాగ్యకరమన్నారు. పట్టణంలో సరఫరా అవుతున్న కిన్నెరసాని నీటిని పాలకులు కానీ, అధికారులు కానీ ఒక్కరోజైనా తాగుతారా అని ప్రశ్నించారు? జిల్లా అధికారులు తక్షణమే స్పందించి స్వచ్ఛమైన మంచి నీరు అందించాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్, తాటిపాముల హరికృష్ణ, నౌతాన్, తేజ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గట్ల శ్రీనివాస్ రెడ్డి మృతి

పినపాక 09(నిజం చెపుతాం)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఏడూళ్ల బయ్యారం గ్రామం పినపాక మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గట్ల శ్రీనివాసరెడ్డి (53) మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. గత మూడు రోజుల క్రితం ఎడల బయ్యారం క్రాస్ రోడ్ లోని పోలీస్ స్టేషన్ ఎదురుగా వాహన ప్రమా దంలో గాయపడగా హన్మకొండ ఆసుపత్రికి తీసుకెళ్ళి నారు చికిత్స చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. మృతదేహాన్ని శుక్రవారం సాయంత్రం మణుగూరు ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు

ఏనుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలన చేసినటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ టీం

తల్లాడ నవంబర్ 9 (నిజం చెప్తాం) ఈరోజు ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలం ఏన్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పరిశీలన చేసినటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ అండ్ ఇంచార్జ్ శ్రీ తేల్లూరి చిన్న ఏసు అదే విధంగా డాక్టర్స్ తో పది నిమిషాలు మాట్లాడటం జరిగినది రోజుకు సార్ ఎన్ని ఓపీలు వస్తాయి వైద్యం ఎలా నడుస్తుంది
మందులు టయానికి ఇస్తున్నారా టయానికి మందులు పైనుంచి వస్తున్నాయా అని అడగడం జరిగినది అదేవిధంగా రోగులు పట్ల డాక్టర్స్ నర్స్ ఆశ వర్కర్లు ఎలా వర్క్ చేస్తున్నారు ప్రవర్తిస్తున్నారు అని అడుగుతూ మరియు చట్టాలపై కొన్ని అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలి రోగులకు ఏ ఏ హక్కును కల్పించాలి డాక్టర డాక్టర్స్ కి ఉన్న హక్కులు మరియు సమాచార హక్కు చట్టం వినియోగదారుల చట్టం పోక్సో చట్టం ఆన్లైన్లో ఎలా మోసాలు జరుగుతున్నాయి బాల్య వివాహాలు చట్టం బాల కార్మికుల చట్టం తదితర చట్టాలపై అవేర్నెస్ మీటింగ్ కల్పించుటకై ఆశ వర్కర్లతో అవకాశం ఇవ్వగలరని అడగగా వెంటనే స్పందించి అవకాశం ఇస్తాము అని చెప్పడం జరిగినది

ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసినటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ టీం

తల్లాడ నవంబర్ 9 (నిజం చెప్తాం) ఈరోజు ఖమ్మం జిల్లా ఏనుకూరు మండలం ఏన్కూరు రెసిడెన్షియల్ ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులను మర్యాదపూర్వకముగా కలిసినటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ శ్రీ తేల్లూరి చిన్న ఏసు అదే విధంగా చట్టాలపై మరియు పిల్లల చదువులపై అవేర్నెస్ మీటింగు పెట్టుటకై ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డిని అడగగా తక్షణమే స్పందించి 22వ తారీకు అవకాశం

మణుగూరు ఏరియా లో పర్యటించిన సింగరేణి జిఎం(సెక్యూరిటి) చందా లక్ష్మినారాయణ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: నవంబర్ 9 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సింగరేణి కాలరీస్ జిఎం (సెక్యూరిటి) చందా లక్ష్మినారాయణ తమ మణుగూరు ఏరియా పర్యటనలో భాగంగా ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ ని మర్యాద పూర్వకంగా వారి ఛాంబర్ లో కలవడం జరిగింది. ఈ సందర్భంగా జిఎం(సెక్యూరిటీ) గా నూతనంగా బాధ్యతలు స్వీకరించి మణుగూరు ఏరియాకు మొదటి సారిగా విచ్చేసిన చందా లక్ష్మినారాయణని ఏరియా జీఎం దుర్గం రాంచందర్ పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు, మణుగూరు ఏరియాలో సెక్యూరిటీ విభాగం ద్వారా తీసుకుంటున్న చర్యల గురించి మరియు ముందస్తు జాగ్రత్తల గురించి చర్చించడం జరిగింది. అనంతరం జిఎం (సెక్యూరిటి) చందా లక్ష్మినారాయణ మెయిన్ చెక్ పోస్ట్, పికేఓసి చెక్ పోస్ట్, మణుగూరు ఓసిద చెక్ పోస్ట్ మరియు క్వారి వ్యూ పాయింట్ మరియు మణుగూరు ఏరియాలో సెక్యూరిటీపరంగా వున్న ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలించి ఆయా పోస్టులలో రికార్డులను తనిఖీలు నిర్వాహించారు. అనంతరం మణుగూరు ఏరియా సెక్యూరిటీ అధికారి కే. శ్రీనివాస్ తో మాట్లాడుతూ... సెక్యూరిటీ సిబ్బంది విధులు ఎంతో బాధ్యతాయుతమైనవి ఎల్లప్పుడు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తూ నిబద్ధతతో పనిచేసేలా తగు చర్యలు చేబట్టాలని సూచించారు. భద్రతపరంగా సంస్థ యొక్క ఆస్తులను కాపాడాలని, అన్యాక్రాంతం కాకుండా అనునిత్యం పటిష్టంగా నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ ఆర్. శ్రీనివాస్ పికేఓసిగ ప్రాజెక్ట్ అధికారి టి లక్ష్మీపతి గౌడ్ మణుగూరుఓసి ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస చారి డిజిఎం(పర్సనల్) ఎస్ రమేశ్ డిజిఎం(ఐఈ) కే వెంకట్ రావు ఏరియా బొగ్గు క్వాలిటీ మేనేజర్ వెంగళరావు ప్రాజెక్ట్ ఇంజినీర్ వీరభద్రుడు ప్రాజెక్ట్ మేనేజర్ రాంబాబు ఏరియా సెక్యూరిటీ అధికారి కే శ్రీనివాస్ ఏరియా సర్వే అధికారి శైలేంద్ర పర్యావరణ అధికారి జే శ్రీనివాస్ మేనేజర్ మణుగూరు ఓస్సి రాజేశ్వర రావు డివైపిఎం పిబి అవినాష్, సీనియర్ అకౌంట్స్ అధికారి సంధ్య రాణి సీనియర్ పర్సనల్ అధికారి ఓంకార్ బాపు సీనియర్ ఎస్టేట్స్ అధికారి బాబుల్ రాజ్ జూనియర్ ఇన్స్పెక్టర్ కే రాజనర్సు ఇతర అధికారులు మరియు సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.